# విద్యార్థి వెలుగు

Volume IV-Issue III

March 2020




క్రీస్తు



– అతిథి సంపాదకీయం

# మహిళా దినోత్సవం

మార్చి 8వ తేదిని ప్రపంచమంతా అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకుంటోంది. దీనినే **'యునైటెడ్ నేషన్స్ డే ఫర్ విమెన్స్ రైట్స్ అండ్ ఇంటర్‌నేషనల్ పీస్'** అని కూడా అంటారు. స్త్రీల పట్ల వివక్షను నిర్మూలం చేయాలనేది దీని లక్ష్యం. స్త్రీ హక్కుల పరిరక్షణను గూర్చి ర్యాలీలు, మీటింగులు, డిబేట్లు, సెమినార్లు, కాన్ఫెరెన్సులు ఏర్పాటు చేసి, తమ తమ రంగాల్లో ప్రగతి సాధించినవారితో ప్రోత్సాహపరచాలనే గురితో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. అయితే బైబిల్‌లోని స్త్రీలను, మహిళా మిషనరీలను జ్ఞాపకం చేసుకొని పురికొల్పు పొందడానికి ఈ దినాన్ని మనం ఉపయోగిస్తే మంచిది. దేవుడు పురుషులతో సమానంగా స్త్రీలను సృషించాడు. ఆమెను చేసినది ఆలస్యమైన ఆలోచన కాదు (ఆది 1:27). మన ప్రభువైన యేసు క్రీస్తు, స్త్రీలకు ఎంతో గౌరవం ఇచ్చారు. తనకు పరిచర్య చేయనిచ్చారు. వారి విశ్వాసాన్ని అభినందించారు. పునరుత్థాన ప్రథమ ప్రత్యక్షతను స్త్రీకిచ్చారు. అనేక ఉపమానాలలో స్త్రీల ద్వారా పరలోక సత్యాలను వెల్లడించారు.

మన దేశంలో ఇడా స్కడర్ వెల్లూరులో, డేమ్ ఎడిత్ మేరీ బ్రౌన్ లూథియానాలో క్రిస్టియన్ మెడికల్ కాలేజ్ హాస్పిటల్ (సిఎంసి) స్థాపించి ఆసియాలో మొదటి స్త్రీల మెడికల్ ట్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసారు. అమీ కార్మిచెల్ దోనావూర్ ఫెలోషిప్ ద్వారా ఎనలేని కార్యాలు నెరవేర్చారు. ఉత్తరప్రదేశ్ లోని బరేలి నందు ప్రత్యేక స్త్రీల ఆసుపత్రి స్థాపించి 27 ఏళ్ళు వైద్య సేవలందించారు డాక్టర్ క్లారా స్వేయిన్. వితంతువులకు, అనాధ బాలికలకు శారదా సదన్, ముక్తి మిషన్ స్థాపించి ఆత్మీయ చైతన్యాన్ని నింపారు పండిత రామాబాయి. ఒరిస్సాలో కుష్టు వ్యాధిగ్రస్తుల మధ్య సేవ చేస్తూ తన భర్త, ఇద్దరు పిల్లలు సజీవదహనం కాబడినప్పటికీ పరిచర్యను కొనసాగిస్తూనే ఉన్నారు గ్లాడిస్ స్టెయిన్స్.

మన యు.ఇ.యస్.ఐ ఆరంభంలో మిసెస్.ఇనాక్, మిసెస్.స్టెరెట్, మిసెస్ విజయా బెంజమిన్ ఇలా ఎంతోమంది అవిశ్రాంతంగా విద్యార్థినుల మధ్య పని చేసారు. లేడీ స్టాఫ్‌గా రవాణా సౌకర్యాలు లేని దినాల్లో కష్ట నష్టాల కోర్చి మిస్ మేరీ బటన్, ఆలిసన్ మిల్లర్, జీన్ పాంక్విస్ట్, రీటా జాక్సన్, మార్జొరీ పెప్పీన్, గ్లాడిస్ చార్లెస్, నయోమి, ఎలిజబెత్ క్లార్క్, ప్రేమా ఫెన్, షర్లీ క్రిస్టోఫర్‌లు అనేక మంది విద్యార్థినుల జీవితాలను కట్టారు.

స్త్రీలు ప్రతి తరంలోను దేవుని చేతిలో పనిముట్లుగా వాడబడ్డారు. మరి ఈ తరంలో పని చేయడానికి, త్యాగపూరితంగా సమర్పించుకోవడానికి మనమంతా సిద్ధపడాలి. లోతైన భారంతో, ప్రార్థనలో పోరాడుదాం. గొప్ప కార్యాలు జరిగించుదాం. అనేకులకు ఆశీర్వాద కారకులమవడం గొప్ప భాగ్యంగా గుర్తించుదాం.

**– సహో.డా.డి. మెర్సి మోషే బాబు.** తార్నాక.

**March 2020**
**VIDYARTHI VELUGU**
A publication of the UESI-TS
Publication Trust

# contents

| | |
|---|---|
| 1. మార్పు రావాలి... | 4 |
| 2. విశ్వాసి భాగ్యము | 8 |
| 3. కుటుంబంలో స్త్రీ పాత్ర | 10 |
| 4. ప్రేమక్క మరియు షెర్లీ అక్కల తాగ్యపూరిత పరిచర్య | 13 |
| 5. మెతుకుసీమ చరిత్రలో సిద్ధిపేట | 15 |
| 6. నువ్వు అబలవి కావు | 20 |
| 7. Each for Equal | 23 |
| 8. DOCTRINE OF JESUS CHRIST | 25 |
| 9. అబీగయీలు | 29 |

## EDITORIAL BOARD

Editor and Publisher:
Mr. Sudhir Kumar Gaddam, Hyderabad.
Managing Editor: Mr. Vijay Prasad, Hyderabad.
Litt. Dept. Secretary: Mr.Nani Babu, Hyderabad.
**Members:**
Dr. Mercy Sujatha, Hyderabad.
Mrs. Ruth Vinay, Rangareddy.
Mr. Michael Fernandez, Hyderabad.
Mr. Simon, Hyderabad.
Mr. Enoch.Y., Khammam.

## UESI-TS Account Details

Account Name: UESI-TS
Bank: State Bank of India
Branch: Barkatpura A/c. No.:**35233350086**
IFSC code: SBIN0007641
Kindly inform the office after depositing
Ph. 7386598974/ 8074042465

## V V & LITERATURE ACCOUNT DETAILS

Name – UESI PUBLICATION TRUST
A/C NO – 0624101037187
Bank – Canara Bank
Branch – East Maredpally,Secunderabad
IFSC – CNRB0000624
Kindly inform office or SMS after depositing amount to
Cell – 7386598974/ 8074042465
Note:This account is only for VV & Literature Purchases

**Themes (Feb'20 to June'20)**
April'20 - Resurrection – పునరుత్థానం
May'20 - Self Esteem – ఆత్మగౌరవం
June'20 - Peer pressure – తోటివారి ఒత్తిడి





# మార్పు రావాలి...

**డిసెంబర్ 2019.** 12 సం॥రాల చిన్నారిని తండ్రి డబ్బు కోసం అనేకమంది పురుషులతో అత్యాచారం చేయించినట్లు వార్త... అసీఫా భాను 8 సం॥రాల చిన్నారి రోజుల తరబడి సాముహిక అత్యాచారానికి గురై హత్య చేయబడింది. ఒక దిశ, ఒక నిర్భయ... ఒక సమత... భారతదేశం మహిళలకు ప్రమాదకరమైన దేశం... వాస్తవమా? దేశంలో నిత్యం మహిళలు, వృద్ధులు, పసిపిల్లలు మీద వయస్సు, లింగ భేధం లేకుండా దాడులు జరుగుతూనే ఉన్నాయి. ప్రభుత్వాలు ఎన్ని నిర్భయ, ఫాక్సోలాంటి చట్టాలు తీసుకువచ్చినా, న్యాయస్థానాలు కఠిన శిక్షలు విధించినా, కామాంధులలో ఎలాంటి భయాన్ని కల్గించ లేకపోతున్నాయి. సమాజంలో ఏ మార్పును చూడలేక పోతున్నాం.

లైంగిక దాడులు, అత్యాచారాలు ఇప్పటి సమస్య కాదు. వీటి గురించి బైబిల్ మౌనంగా లేదు. ఇలాంటి కార్యాలు ఎంతో హృదయ విదారకమైనవి, భయంకరమైనవి కూడ. దేవుని వాక్యం మానవుని జీవితంలోని నిజమైన సమస్యల గురించి మాట్లాడకుండ ఉండదు. అది కల్పిత అసత్య ప్రపంచాన్ని చూపించేది కాదు గాని పాపం యొక్క వాస్తవ ప్రపంచంలోని మురికిని మన ముందుంచుతుంది.

అత్యాచారమనే దారుణం దేవుడు స్త్రీని గాను పురుషుని గాను సృజించిన ఆయన ఉద్దేశాన్ని అస్తవ్యస్తం చేసి, మానవునికి దేవుడిచ్చిన స్వేచ్ఛని దుర్వినియోగం చేస్తుంది. మొదటి నుండి దేవుడు స్త్రీ కాపాడబడి విలువైనదిగా ఉండాలనే ఉద్దేశించాడు. వ్యక్తుల మీద లైంగిక దౌర్జన్యం ఏదేను తోటలో దేవుని మీద దాడే. నిజానికి స్త్రీలు బాధింపబడాలని దేవుడు ఎప్పుడూ ఉద్దేశించలేదు. బాధింపబడినప్పుడు చూసిచూడనట్లు ఉండలేదు. నిస్సందేహంగా ఆయన బలహీనులకు, బాధితులకు అనుకూలుడు.

బలహీనులు, అమాయకులు బలవంతులైన వ్యక్తుల చేతులలో దారుణంగా హింసింపబడినప్పుడు అలాగే ప్రమాదంలో ఉన్న స్త్రీల గురించి, పిల్లల గురించి దేవుడు మౌనంగా ఉండలేదు. దేవుడు లైంగిక పాపాన్ని ఎంత తీవ్రంగా పరిగణిస్తాడో ద్వితి 22:23–29. లేవి 18:19–23, 20:10–21 లో చూడవచ్చు. ప్రతి సందర్భములో బాధితులు రక్షింపబడి దేవుని మాటను ఉల్లంఘించిన వారు శిక్షను ఎదుర్కోవడం మనకు కనబడుతుంది. దేవుని గ్రంథం మనలను పాపం చేయకుండా నిరోధించి లోకపు పోకడల నుండి ప్రత్యేకపరచడమే కాకుండా ప్రతి సంఘటనలో దేవుని స్వభావం, ఆయన న్యాయమైన పాత్రను వెల్లడిచేస్తుంది.

బైబిల్‌లోని వ్యక్తుల యొక్క లైంగిక దాడులు కుటుంబాలను, సమాజాన్ని కొన్ని సందర్భాలలో దేశం మొత్తాన్ని ఎంతగా ప్రభావితం చేసాయో **మొదటిగా** 2 సమూ॥ 13లో చూద్దాం. తామారు దావీదు రాజు యొక్క అందమైన కుమార్తె. ఆమె తల్లి కనానీయుల రాజకుమార్తె. ఆమె యెరూషలేము రాజ భవనంలో, ఇశ్రాయేలు రాజ్య స్వర్ణయుగంలో జీవించింది. దావీదు యొక్క 19 మంది కుమారులతో పాటు పేరు వెల్లడి చేయబడిన ఒకే ఒక కుమార్తె తామారు. దావీదు తరువాత సింహాసనాన్ని పొందడానికి అర్హుడు, జ్యేష్ఠకుమారుడు అమ్నోను. తనకున్న ప్రత్యేక ఆధిక్యత తన చెల్లి పట్ల అసాధారణ మోహాన్ని పెంచుకోవడానికి కారణం అయ్యిందేమో (13:11). పాపం

అసహ్యమైనదే కాదు గాని అది లైంగిక పవిత్రతను ఉల్లంఘిస్తుంది. మోహాన్ని, ఆకర్షణను ప్రేమ అనుకునేలా చేస్తుంది. అమ్నోను ఆమె గురించి చాలా ఎక్కువ సమయమే ఆలోచించాడు.

అమ్నోను స్నేహితుడు, బంధువు అయిన యోహోనాదాబు తామారును పొందటానికి ఇచ్చిన కపటమైన ఆలోచనే తరువాత అతడు వావివరసలు మరిచిపోయి బలత్కారిగా మారడానికి, సొంత సోదరుడి చేతిలో హత్యచేయబడడానికి కారణమైంది. పాపం చేయడానికి ప్రోత్సహించేవారు, సహాయపడేవారు మనకు స్నేహితులు ఏమాత్రం కాదు. అతని సలహాతో అనారోగ్యంగా ఉన్నట్టు నటిస్తూ రోగి వేషం వేసుకున్న అమ్నోనును పరామర్శించడానికి వచ్చిన దావీదు అతని కపటపన్నాగాన్ని గ్రహించక తామారును అమ్నోను ఇంటికి పోయి భోజనం తయారు చేయమని సమాచారాన్ని పంపుతాడు. సమస్తమును ఎరుగుటయందు దేవదూతల జ్ఞానం గల దావీదు బెత్షెబా వ్యవహారం తరువాత అజ్ఞానంతో కూతురు తామారుకు వేదనని, అవమానాన్ని, దు:ఖాన్ని తీసుకురావడమే కాకుండ, జరిగిన అన్యాయాన్ని సరిదిద్దలేని నైతికతను కోల్పోయి, న్యాయం చేయడంలో నిర్లక్ష్యాని చూపాడు. దావీదు యొక్క స్థబ్దత ఇద్దరు కుమారులను, కుమార్తెను కోల్పోవడానికి కారణమైంది. కళ్ళముందే తన కుటుంబం విచ్ఛిన్నమైపోయింది. అమ్నోను సిగ్గుపడే చర్యకు పాల్పడిన తరువాత తామారును మరియెక్కువగా ద్వేషించాడు. ఒక వస్తువు కంటే హీనంగా భావించి 'దీనిని' వెళ్ళగొట్టి తలుపు వేయండని ఆజ్ఞాపిస్తాడు. లైంగిక పాపం ఎప్పుడూ భావోద్వేగాలకు ఇలాంటి హానినే చేస్తుంది. అతడు ఆమెను తన ఇంట్లో నుండి వెళ్ళగొట్టి మరి ఎక్కువ పాపాన్ని ఒడిగట్టుకున్నాడు. తామారు స్వంత అన్న అబ్షాలోము కూడా స్వార్ధపూరిత ప్రేమను కలిగి ఆమెను ఓదార్చాడు (20 వ.). 22 వ॥ లో అబ్షాలోము సింహాసనాన్ని స్వాధీనపరచుకొనే తన ప్రణాళికను దెబ్బతీసే పని ఏదీ జరుగకుండా ఉండడానికి ఏమీ మాట్లాడలేదు, చెల్లిని మాట్లాడనీయలేదు. తన చెల్లి విషయంలో సత్వర న్యాయం జరగాలని కోరుకోలేదు. తామారు జీవితం ఈ కాలంలో మనకు ఎన్నో జీవిత సత్యాలను నేర్పుతుంది. ఆ దినాలలో తనపై జరిగిన దుశ్చర్యకు వ్యతిరేకంగా ధైర్యంతో దేవుని వాక్యానుసారంగా నిలబడిన ఒకే ఒక వ్యక్తి తామారు. నా అన్నా, నన్ను అవమానపరచకు ఈలాగు చేయుట ఇశ్రాయేలీయులకు తగదు. ఇట్టి జారకార్యము 'నీవు' చేయవద్దని అన్నగా చెల్లి యొక్క పవిత్రతని, ప్రతిష్ఠని, క్షేమాన్ని కాపాడవలసిన బాధ్యతను అమ్నోనుకు గుర్తుచేసింది. అతడు చేసే ఈ పని దేవుని పిల్లలకు తగదని హెచ్చరించింది. ఇశ్రాయేలు దేశంలో దేవుని భయం లేక దౌర్జన్యం చేసేవారికి మరణశిక్ష ఉంటుందని, ఈ జారత్వం చేయడం ద్వారా తన ప్రాణాన్ని, రాజ్యాన్ని ఘణంగా పెట్టొద్దని బతిమాలుకుంది. అంతేకాకుండా తన అన్నకు రాజుతో మాట్లాడమని మంచి ప్రణాళికను కూడా ఇచ్చింది.

ఇక్కడ తామారు జీవితం వ్యర్ధమై పోయినట్లు మనకు కనపడుతున్నా ఆమె సాక్ష్యం వ్యర్థం కాలేదు. తామారు, జ్ఞానం, దౌర్జన్యానికి ఎదురునిలిచిన ఆమె ధైర్యం నేటికీ మాట్లాడుతు మన తరానికి కూడా స్ఫూర్తినిస్తున్నాయి. జీవాన్ని కోరుకొని మేలైనది వినడానికి ఇష్టపడే వారి కోసమే తామారు జీవితాన్ని గౌరవిస్తూ దేవుడు తన గ్రంథంలో ఆమె గురించి రాయించాడు. దేవుని సత్యం ఎల్లప్పుడూ చెడును, దుర్మార్గాన్ని ఎదుర్కోవడానికి ఉపయోగపడుతుంది. అమ్నోను, అబ్షాలోము దైవభక్తిగాని, దేవుని భయంగాని లేని మూర్ఖత్వాన్ని తెలుపుతూ ఉంటే తామారు దైవ జ్ఞానాన్ని సూచిస్తుంది. అమ్నోనుకు జీవితానిచ్చే జ్ఞానాన్ని ఇచ్చి తామారు చెడును సత్యంతో ఎదుర్కొంది. కొన్ని సంవత్సరముల తరువాత ఆమె సోదరుడైన సొలొమోను జ్ఞానాన్ని స్త్రీతో పోల్చి సామెతల గ్రంథం రచించారు. తామారు మరియు దేవుని జ్ఞానం మనకు బోధించేదేమంటే (సామె 1:20-24, 8:1-13) నిజం మాట్లాడడం, చెడుతనాన్ని అసహ్యించుకోవడం (సామె 3:13-26), దేవునికి భయపడడం (సామె 31:30).

**రెండవదిగా** ఆదికాండం 34వ అధ్యాయంలోని దీనా జీవితం కొన్ని జీవిత సత్యాలను ఈ తరానికి బోధిస్తుంది. యాకోబుకు కనిన లేయా ఏకైక కుమార్తె దీనా. యాకోబు పద్దనరాము నుండి వచ్చి షెకెమను ఊరి ముందర గుడారంలో నివసిస్తున్న సమయంలో దీనా ఆ దేశపు అమ్మాయిలను చూడాలని వెళ్ళింది (34:1). ఒక టీనేజ్ అమ్మాయి కుండే ఉత్సుకత, కుతుహలం ఆమెను ఒంటరిగా తెలియని ప్రదేశానికి నడిపించింది. ఆమె ఇంట్లో ఉండేందుకు ఇష్టపడలేదు. తనకు ఆమె తండ్రికి కూడా అంత భావోద్వేగ సంబంధం ఉన్నట్లు కనపడదు. యాకోబు తన భార్యల విషయంలో పక్షపాతం చూపించడం, తన అన్నతో, మామతో సరియైన సంబంధాలు లేకపోవడం

అతని కుటుంబ పరిస్థితులు ఇవన్నీ తన పిల్లల హృదయాలను గెలుచుకునే విషయంలో విఫలమవ్వడానికి కారణమయ్యాయేమో. దీనా అమాయకంగా, తెలివిలేకుండా, తిరుగుబాటుతో ఒంటరిగా తెలియని ప్రాంతానికి వెళ్ళిందో, బయటి ప్రపంచం ఎంత ప్రమాదకరమో తెలియక వెళ్ళిందో మనకు తెలియదు. వాళ్ళ అమ్మకు తెలుసో లేక కూతురుని వారించిందో లేదో, ఆమెతో ఎవరినైనా పంపుతానని అన్నా వద్దందో ఇవేవి మనకు ఈ అధ్యాయంలో కనపడవు. అంతేకాకుండా వాళ్ళ నాన్న అన్యుల పొరుగున నివాసముండడానికి ఎందుకు నిర్ణయం తీసుకున్నాడో తెలియదు. దేవుని గూర్చి ఒక్కసారి కూడా ఈ సంఘటనలో ప్రస్తావించబడదు. నిజంగానే దేవుని జ్ఞానంతో ఇక్కడ ఏ విషయాలు జరిగినట్లు మనకు కనబడవు. పాపపు భావోద్రేకాలైన వాంఛ, అత్యాచారం, నిర్లిప్తత, క్రోధం, వంచన, నరమేధం, దురాశ. కుటుంబ వివాదం ఈ భాగంలో కనబడుతాయి. దీనా ఆ దేశపు కుమార్తెలను చూడాలనుకొని వెళ్ళితే ఆ దేశపు రాకుమారుడైన షెకెము ఆమెను చూసి, పట్టుకొని, శయనించి అవమానపరిచాడు. ఆమెను ప్రేమిస్తున్నాను, భార్యగా కోరుకుంటున్నాను అని చెప్పి హింసాత్మకంగా అత్యాచారం చేసి ఇంట్లో బంధించి తన వింతైన 'ప్రేమను' తెలియచేసాడు. ఈ సంఘటనలో షెకెము తండ్రి హమోరు అతని ప్రవర్తనను మందలించలేదు. దీనా పట్ల చేసిన దౌర్జన్యానికి ఆమెకు గాని, ఆమె కుటుంబానికి గాని క్షమాపణ చెప్పలేదు. అంతేకాకుండా యాకోబుకున్న పరిస్థితిని నియంత్రించడానికి ఈ సంఘటనను వాడుకున్నాడు. నిజానికి దేవుని ప్రజల జీవిత ప్రమాణాలు అన్యుల జీవన ప్రమాణాలకు భిన్నంగా ఉంటాయి (2 కొరింథీ 6:14). దీనా అన్నలు తామారు అన్నలలాంటి వారు కాదు. షిమ్యోను, లేవి తన చెల్లికి జరిగిన అవమానానికి కోపం, మోసం, యుక్తితో షెకెము ఊరిలోని అందరి పురుషులను చంపి దీనాని తీసుకొని వెళ్ళిపోయారు.

దీన జీవితంలో ఈ సంఘటన జరిగిన తరువాత ఆమె యొక్క మాటలు, అభిప్రాయాలు మరియు భావాలు గాని ప్రస్తావించబడలేదు. యాకోబు గాని అతని కుటుంబంగాని దీనా యొక్క హృదయాన్ని తెలుసుకోలేక పోయారు. ఎప్పుడైనా యవ్వనస్థులు జీవితంలోని కీలక సంవత్సరాలలో ఉన్నప్పుడు వారికి గతంలో కంటే ఎక్కువగా కుటుంబ సభ్యుల అవసరం ఉంటుంది. ఇంట్లో దొరకని ఆప్యాయత, ఆదరణ, ప్రేమ కోసం వెతకకూడని ప్రదేశాలలో, పొందకూడని వ్యక్తుల దగ్గర పొందడానికి ప్రయత్నాలు చేసి జీవితాన్ని పాడుచేసుకుంటారు. దీనా విషయంలో చాలా విచారకరమైన విషయం ఏమిటంటే ఆమె తండ్రికి ఉన్న గొప్ప ఆందోళన ఆమె యొక్క పవిత్రత, భవిష్యత్తు లేదా అన్యుల మధ్యలో అతని సాక్ష్యం కాదు గాని అతని సొంత 'భద్రతే' (ఆది 34:30).

ఇతరులతో (Specially with opposite gender) మర్యాదతో మరియు గౌరవంగా ఎలా ప్రవర్తించాలో ముందునుంచే మన పిల్లలకు, విద్యార్థులకు బోధించాలి. లైంగిక దాడులు, వేధింపుల గురించి గొంతెత్తి ధైర్యంగా చెప్పడం నేర్పించాలి. స్త్రీలతో స్నేహపూర్వక మరియు పవిత్ర సంబంధాలు కలిగి, వారికి ఎంతో విలువను, ప్రాముఖ్యతను ఇచ్చిన ప్రభువు మాదిరిని మనమందరం కుటుంబ, సహవాస మరియు సమాజ జీవితాలలో కలిగియుండాలి.

> **పాపం ఎల్లప్పుడూ తీవ్రమైన, వినాశనకరమైన ప్రభావాన్ని కలిగి ఉంటుంది. పాపం యొక్క దుష్ప్రభావం ఆ వ్యక్తుల మీదే కాకుండా కుటుంబం, సంఘం మరియు సమాజం మీద కూడ పడుతుంది. ప్రత్యేకించి లైంగిక పాపం యొక్క పర్యవసానాలు ఎంతో దారుణంగా ఉంటాయి.**

మీరుండే పరిసరాలు మరియు పరిస్థితుల గురించి జాగ్రతగా ఉండండి. ఎంచుకునే స్నేహితుల పట్ల జాగ్రత్తపడండి. మీరు సరైనది చేయడానికి ప్రోత్సహించే స్నేహితులేనా కాదా అన్నది దేవుని వాక్యం ద్వారా తెలుసుకోండి (1 కొరింథీ 15:33). యుక్త వయస్సులోని బాలబాలికలపై అత్యాచారం, హత్యలు జరుగుతుంది ఎక్కడో కాదు భూమి మీద ఎంతో భద్రత ఉంటుంది అని భావించే స్థలాలలో ఒకటైన ఇంట్లోనే, స్వంత తల్లిదండ్రుల వల్ల, తక్షణ కుటుంబ సభ్యులు, బంధువులు, పరిచయస్థులు, స్నేహితుల ద్వారానే. వారు కోరుకోనేది పొందటానికి తప్పుడు ప్రేమను చూపించే వ్యక్తులకు దూరంగా ఉండండి. ఒంటరిగా నిర్జన ప్రాంతాలకు వెళ్ళకూడదు. ఇలాంటివి

నాకు జరుగవు అని అనుకుంటూ మోసపోవద్దు (1 కొరింథీ 6:9, 2 తిమో 3:13, తీతు 3:3). మా ఇద్దరికి హానికరమైనది వ్యతిరేకమైనది ఏమీ చేయవద్దని అతన్ని లేక ఆమెను ఒప్పించగల శక్తి ఉందనే అపోహతో మోసపోవద్దు. ఇది ఎప్పటికి నాకు జరుగదు, నేను చేయను అనుకునేంత అతినమ్మకం మరియు అజ్ఞానంలో ఉండొద్దు.

ఎవరైనా మనపట్ల ఆసక్తి చూపిస్తూ 'ప్రేమ' అని చెప్పినప్పుడు అది నిజం కాదని అర్థం చేసుకోవాలి. 'నేను నిన్ను ప్రేమిస్తున్నాను' అనే వ్యక్తులను గురించి జాగ్రతగా ఉండాలి. మనం చేయకూడని పనులను చేయమని ఒత్తిడి చేస్తూ 'నన్ను నిజంగా నీవు ప్రేమిస్తే... ఇది చెయ్యి అది చెయ్యి' అనే వారికి దూరంగా ఉండాలి. ఇటువంటి మాటలకే సంసోను బలైపోయాడు. ఎవరైన ఒంటరిగా ఉంచడానికి ప్రయత్నించినా, మన కదలికలను నియంత్రించడానికి బలవంతపెట్టినా, తల్లిదండ్రులు, మంచి స్నేహితుల నుండి వేరు చేయడానికి ప్రయత్నించినా వారితో ఎంతో జాగ్రత్తపడాలి. ఈ హెచ్చరికలు యౌవనస్తులకే కాదు అందరికీ వర్తిస్తాయి. దురదృష్టవశాత్తు మనుష్యులను పోలిన మృగాలు ఇంట్లో, కళాశాలలో, కొన్నిసార్లు ప్రార్థనా సమావేశాల్లో, ఎక్కడైనా ఉండొచ్చు.

పాపం ఎల్లప్పుడూ తీవ్రమైన, వినాశనకరమైన ప్రభావాన్ని కలిగి ఉంటుంది. పాపం యొక్క దుష్ప్రభావం ఆ వ్యక్తుల మీదే కాకుండా కుటుంబం, సంఘం మరియు సమాజం మీద కూడ పడుతుంది. ప్రత్యేకించి లైంగిక పాపం యొక్క పర్యవసానాలు ఎంతో దారుణంగా ఉంటాయి. ఏ ప్రేమ సంబంధాన్నైనా కేవలం లైంగిక ఆకర్షణగా చూపుతున్న మీడియా/లోకంలో మనం జీవిస్తున్నాము. యల్‌జిబి, వ్యభిచారం మరియు జారత్వం గురించి అత్యున్నత న్యాయస్థానాలు, ప్రభుత్వాలు మరియు సమాజం తప్పుకాదు అని చెప్పవచ్చేమో గాని దేవుని వాక్యం పాపం విషయంలో ఎప్పటికీ రాజీపడదు.

కాబట్టి పవిత్రత మరియు నైతికత విషయంలో జాగ్రత్త పడాలి. Beware of sexual immorality (not even a hint) (మత్తయి 5:28, ఎఫెసీ 5:3), Immodesty (1 తిమో 2:9-10), Fornication (1 థెస్స 4:3-5), Pornography (1 యోహా 2:16). Protect yourself by using websites like 'Covenant Eyes'.

**పాపంతో మనం వ్యవహరించాల్సిన తీరు.**

**మొదటిగా** పాపాన్ని ఒప్పుకొని విడిచిపెట్టాలి (సామె 28:13). పశ్చాత్తాపంతో దేవుని దగ్గరకు పరుగెత్తుకు రావాలి. ప్రభువు దగ్గర క్షమాపణ దొరుకుతుంది (కీర్త 130:4). పాపం నుండి తిరిగి రావడానికి దేవుని సహాయం ఎంతో అవసరం. అప్పుడు పశ్చాత్తాపం యొక్క ఫలాన్ని చూడగలం.

**రెండవదిగా** దిద్దుబాటు అవసరం. క్రమశిక్షణ అవసరమైనప్పుడు మందలిస్తే బాధపడకుండ, తిరుగుబాటు చేయకుండా తప్పును సరిదిద్దుకోవాలి (హెబ్రీ 12:4-12). **మూడవదిగా** మన జీవనశైలిని మార్చుకోవాలి (2 తిమో 2:22). యౌవన వ్యామోహాలు, లైంగిక కోరికలకు వయస్సు లింగ భేదాలు ఉండవు. వాటి నుండి మానసికంగా పారిపోవాలి. చూడకూడనివి చూడడం, చదవకూడనివి చదవడం చేయకుండా పారిపోవాలి. స్మార్ట్ ఫోన్‌లలో చూడకూడని వెబ్‌సైట్‌ని మరియు మాట్లాడకూడని వ్యక్తుల కాంటాక్ట్స్‌ను బ్లాక్ చేయ్యాలి. అప్పటికీ శోధింపబడుతుంటే ఫోన్ నంబర్ మార్చుకోవాలి. మన జీవితం ఫోన్ కంటే ఎంతో విలువైనది. అది ప్రభువు తన స్వరక్తముతో వెలపెట్టి కొన్నది అని గుర్తుచేసుకోవాలి మరియు శారీరకంగా పారిపోవాలి.

మనలను ప్రలోభపెట్టి జీవితాన్నే సర్వనాశనం చేసే పరిస్థితులను, ప్రదేశాలను మరియు వ్యక్తులను విడిచిపెట్టి పారిపోవడమే కాకుండా నీతిని, విశ్వాసాన్ని, ప్రేమను, సమాధానాన్ని వెంటాడాలి. **'యాన్ ఐడిల్ మైండ్ ఈజ్ డెవిల్స్ వర్క్‌షాప్'.** ఒంటరిగా కాకుండా పాపంతో పోరాడుతూ పరిశుద్ధత కోసం తపించే విశ్వాసులతో కలిసి నడవాలి. మార్పు మన దగ్గరనుండే ప్రారంభం కావాలి.

**తొట్రిల్లకుండ మనలను కాపాడుటకు తన మహిమ యెదుట ఆనందముతో మనలను నిర్దోషులుగా నిలువబెట్టుటకును, శక్తిగల మన రక్షకుడైన అద్వితీయ దేవునికి మన ప్రభువైన యేసు క్రీస్తు ద్వారా, మహిమయు మహాత్మ్యమును ఆధిపత్యమును అధికారమును యుగములకు పూర్వమును ఇప్పుడును సర్వయుగములును కలుగును గాక ఆమెన్.**

- సహోదరి.మాధవి సుధీర్ గడ్డం
స్టాఫ్, హైదరాబాద్.



# విశ్వాసి భాగ్యము

**ఉపోద్ఘాతం:** త్రిత్వంలోని ఐక్యత గురించి మనకు తెలిసింది చాల తక్కువ. మనకు యేసుక్రీస్తు ప్రభువు చెప్పక పోతే అసలు త్రిత్వమును గూర్చిన సరైన అవగాహన ఉండేది కాదు. ముగ్గురు ఆత్మలైన వ్యక్తులు, ఒకే దేవుడు అనే సద్విషయం పూర్తిగా అర్థం చేసుకోవడం ఎవరికి సాధ్యం కాదు. కాని ఒక సంగతి మాత్రం సత్యం, వారు ముగ్గురు దేవుళ్ళు కాదు ఒకే దేవుడు. ఈ ఏకత్వమే క్రైస్తవ విశ్వాసానికి, నమ్మకానికి ఆయువుపట్టు. ఈ సత్యమునకు బయట భయంకరమైన అబద్ధం నివురుకప్పిన నిప్పులా వేచిఉంది.

## 1. త్రిత్వము-దేవునిలోని ఐక్యత:

పాత నిబంధనలో అస్పష్టంగా, పాక్షికంగా బయలుపరచబడిన త్రిత్వ సత్యము నూతన నిబంధనలో చాల స్పష్టంగా మనకు వివరించబడింది. క్రొత్త నిబంధనంతటిలో త్రిత్వములోని ఏకత్వము అదే సమయంలో త్రిత్వములోని బహుళత్వము స్పష్టంగా గమనించవచ్చు. క్రొత్త నిబంధనలో కూడ దేవుడొక్కడేయని నొక్కివక్కాణిస్తుంది (మత్తయి 23:9, మార్కు 10:18, 12:29, యోహాను 5:44). దైవత్వంలోని ముగ్గురు వ్యక్తులు తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్ముడు వేరు వేరు వ్యక్తులు గాను, ఒకే దేవుడు గాను క్రొత్త నిబంధన గుర్తిస్తుంది. దేవుని లోని ఈ ఐక్యత మానవ సమాజంలోని ఐక్యతకు మూలము. దేవునితో మానవుడు ఆత్మద్వారా సంబంధం నుండి ఆ ఐక్యత లేక ఏకత్వం మానవుని వ్యక్తిత్వంలోనికి, కుటుంబంలోనికి, సంఘం, సహవాసములలోనికి ప్రవహిస్తుంది. దేవునితో సంబంధం తెగిపోయినప్పుడు ఈ ఐక్యతకు అర్థం లేదు.

అందుకే కీర్తన 133 లో దావీదు ఐక్యతను (సహోదరుల మధ్యగల) వివరిస్తూ అది పైనుండి క్రిందకు ప్రవహించే పరిమళ తైలముతోను. హెర్మోను మంచుతోను పోల్చాడు. ఎవరైన ఈ ఏకత్వాన్ని అనుభవించాలంటే వారు దానిని దేవుని ద్వార మాత్రమే అనుభవించగలరు. ఇదే నిజమైన ఐక్యత. ఇది భౌతిక అంశాలపై ఆధారపడి ఉండదు. ఈ లోకంలో ఐక్యత రంగు, భాష, తెగ, జాతి, మతం, పార్టీ మొదలగు విషయాలపై ఆధారపడి ఉంటుంది.

దైవత్వంలోని ఈ ఏకత్వంలో దేవుని నైజంలోని లక్షణాలను అర్థం చేసుకొనగలము. దేవునిలో గల సమానత్వం, ప్రేమానురాగం, ఒకరినొకరు గౌరవించుకోవడం, ఘనపరచుకోవడం, ఒకరికొకరు లోబడడం గుర్తించగలము (ఫిలిప్పి 2:5-11, హెబ్రీ 1:8,10, యోహాను 14:9 - సమానత్వం). దేవునిలోని ఏకత్వం దేవుని పరిశుద్ధతను తెలియజేస్తుంది. దైవత్వంలోని ముగ్గురు వ్యక్తుల మధ్యగల అపూర్వమైన ప్రేమ బంధమే పరిశుద్ధతగా అర్థం చేసుకొనగలము. అందుకే దేవుడు తన ప్రజలకు ధర్మశాస్త్రమును ఇచ్చినప్పుడు మొదటి 4 ఆజ్ఞలు దేవుని ప్రేమించుటగాను మిగత 6 ఆజ్ఞలు తోటి మానవులను ప్రేమించుటగాను ఇచ్చాడు (మార్కు 12:29-31).

## 2. మానవ సృష్టిలోని ఐక్యత మరియు పతనం వలన వారిలో వచ్చిన స్వీయ వైరుధ్యం:

దేవుడు ఆదాము, హవ్వలను సృష్టించినప్పుడు దేహము, ప్రాణము, ఆత్మలనే మూడు భాగములుగ చేసి వాటిలో అద్భుతమైన ఏకత్వమును ఉంచాడు. దేవుని ఆత్మకు మానవుని ఆత్మకుగల ఐక్యత ద్వారా ఈ ఐక్యతను ఆత్మ, ప్రాణ, దేహములు కలిగి ఉండుట సాధ్యమైనది.

దేవుని దగ్గరనుండి మానవునిలోనికి దేవుని జీవమును, సత్యము అరమరిక లేకుండ ప్రవహించుటకు వీలు కలిగింది. మానవ ఆత్మ యజమానిగాను, ప్రాణము గృహనిర్వాహకునిగాను, దేహము సేవకునిగాను, అద్భుత ఏకత్వమును కలిగి ఉండినది.

ఈ ఐక్యతను ఆదాము, హవ్వలు తమ ఆత్మ, ప్రాణ దేహములలో అనుభవిస్తూ భార్యభర్తలుగ ఏకత్వములో జీవించారు. వారి మధ్యగల ఏకత్వము దేవునిలో నుండి ప్రవహించిన ఏకత్వమే! త్రిత్వములోని సమానత్వం, ప్రేమతత్వం, ఒకరినొకరు గౌరవించుకోవడం, నిరభ్యంతరంగ కొనసాగింది. ఈ ఐక్యత లేక ఏకత్వం అనే ప్రవాహం దేవునిలో నుండి సజావుగా ప్రవహించినంత కాలం వారి కుటుంబ జీవితంలో శాశ్వత జీవం, ఆశీర్వాదం ఉనికిని కలిగి ఉన్నాయి.

పాపం దేవునితో గల ఐక్యతను భగ్నం చేయుట వలన దేవుని జీవం, సత్యం, ఐక్యత, ప్రేమ ఆగిపోయి ఆత్మ బలహీనమై పోయింది. ప్రాణంలోని 'అహం' పాపస్వభావంగా మారి వ్యక్తి యాజమాన్యాన్ని తన

చేతులలోనికి తీసుకొని నియంతయైన యజమానిగా మారింది. దేవునితో గల ఐక్యతను కోల్పోయిన మానవుడు తన వ్యక్తిత్వంలోని ఐక్యతను కోల్పోయాడు.

**3.విశ్వాసిలో తిరిగి నెలకొల్పబడిన ఐక్యత:**

సిలువలో జరిగిన పాపప్రాయశ్చిత్తార్థ బలి అయ్యి సమాధి గెలిచిన యేసు క్రీస్తు ప్రభువు తిరిగి మానవుని దేవునితో ఐక్యపరిచారు. చాలా మంది విశ్వాసులకు ఈ ఐక్యత లోని గొప్పతనం, ఒక విశ్వాసి పొందిన భాగ్యము, అతనికియ్యబడిన అంతస్థు, తద్వారా దేవుని కృపకు తెరవబడిన ద్వారం అర్థం చేసుకుంటే పాపం మీద విజయం మన నూతన జన్మహక్కు అనే సత్యం భోధ పడుతుంది.

రోమా 6:3-6 వచనాలలో ఈ ఐక్యత గురించి పౌలు వివరించాడు. "క్రీస్తు యేసు లోనికి బాప్తీస్మము పొందిన మనమందరము..." అన్న వాక్యము నీటి బాప్తీస్మమును గురించి వ్రాసినది కాదు. 'బాప్తీస్మము' అన్న మాటకు రెండు అర్థాలు ఉన్నాయి. 'ముంచుట', అలంకారయుక్తమైన అర్థము ఏకత్వము లేక ఐక్యపరచబడుట. ఇక్కడ పౌలు రెండవ అర్థము అనగా యేసు క్రీస్తు ప్రభువుతో ఐక్యత పొందిన విశ్వాసులందరు ఆయన మరణములోనికి ఐక్యత పొందారు. అనగా ఆయన సిలువ మరణములో పౌలు పొందిన అనుభవం వారి స్వంతం.

ఒక విశ్వాసి రక్షించబడినప్పుడు ఆ వ్యక్తిని దేవుడు యేసుక్రీస్తు ప్రభువులో ఐక్యపరిచాడు. దీనినే మనము 'జీవ సంబంధము' లేక 'నిత్య జీవసంబంధము' అంటాము. ఈ ఐక్యత యొక్క ప్రాధాన్యత విశ్వాసులముగా మనకు అర్థం కావాలి. క్రైస్తవ విశ్వాస జీవితము యావత్తు ఈ సత్యం మీద ఆధారపడి ఉంది. ప్రభువుతో మన ఐక్యత మనలను ప్రభువు యొక్క ప్రతి అనుభవములోను సమాన పాలిభాగస్థులనుగా చేసింది. ఆయన సిలువ, మరణ మరియు పునరుత్థాన అనుభవములో, ఆరోహణ అనుభవములో పాలిభాగస్థులను చేసింది. ఈ విధంగా దేవునితో ఐక్యత నాలో ఈ అసాధ్యాలను సాధ్యపరచింది.

ఆయనలో గల సిలువ మరణ అనుభవం నేను ఎన్నడు సాధించలేని ఒక గొప్ప వేర్పాటును నాలో జరిగించింది. ఆయనతో నేను కూడ చనిపోతూ పాప స్వభావము యొక్క యాజమాన్యం, ప్రభుత్వం నుండి విముక్తుడనయ్యాను. ఇదే పాపము పై విజయ రహస్యం. నేను, నా పాప స్వభావము కలిసి పుట్టాము. నేను భౌతికంగా ఎదుగుచున్నప్పుడు నాతో కూడ నా పాప స్వభావం ఎదిగింది. అది నన్ను అనగా నా మనస్సును సంపూర్ణముగా లోబరచుకొని నా యజమానిగా మారింది. తనలోని పాప దురాశలను నాలో ప్రేరేపించి నాలో నెరవేర్చి నన్ను దేవుని ఉగ్రతకు పాత్రునిగా చేసింది. దాని బలం నుండి తప్పించుకొనుటకు నాకు శక్తి లేదు (రోమా 7:23). కాని ప్రభువు మరణములో నాకు కలిగిన ఐక్యత నేను పాప స్వభావానికి చచ్చిపోవడానికి సహాయం చేసింది, సాధ్యపరచింది. ప్రభువుతో నాకు గల ఐక్యత పాప స్వభావ ప్రభుత్వం నుండి నన్ను విముక్తుడను చేసింది. ఇది ఒక చారిత్రక సత్యం (రోమా 6:14).

**4.నూతనలోకం:**

దేవునితో ఏర్పడిన ఐక్యత ఒక నూతన లోకమునకు ద్వారం తెరచింది. దానిని దైవవాక్యం 'కృప' అంటుంది. విశ్వాసం ద్వారా దేవునితో ఐక్యపరచబడిన నాకు కృపలో పాపానికి చనిపోవడానికి పాపాన్ని జయించడానికి కావలసినదంతా ఉచితంగ దొరికింది (తీతు 2:11). పాప స్వభావపు ప్రభుత్వాన్నుండి విడిపించబడిన నా మనస్సుకు దేవుడు తన సత్యాన్ని బోధించడానికి వీలైంది. దేవుని అద్భుత సత్యం నాకు అర్థం కావడానికి దేవుడు నా మనస్సుకు శక్తి నిస్తాడు. దీనిని దైవవాక్యం మనోనేత్రాలు తెరువబడడం, హృదయం తెరువబడడం అని చెప్తుంది (2 కొరింథీ 4:4, ఎఫెసి 1:17).

దేవుని విషయాలకు ఆత్మీయ గ్రుడ్డితనంలో ఉన్న నాకు మనోనేత్రాలు తెరువబడుట వలన ఒక నూతన లోకాన్ని చూడగలుగుతున్నాను. ఆ లోకం భౌతిక నేత్రాలకు కనబడునది కాదు. అది నేను నిత్యత్వంలో జీవించబోయే వేరొక లోకం. ఆ లోకం పేరు దేవుని రాజ్యం. ఆ రాజ్యంలో దేవుని శాంతి, ఆనందాలు సమృద్ధిగా లభిస్తాయి. ఆ రాజ్యంలో దేవుడే రాజు, ఆయన చిత్తమే రాజ్యాంగం. అది ఒక అద్భుత రాజ్యం. అది భౌగోళిక రాజ్యంగా ఈ భూమి మీద కనబడక ముందు నా మనస్సులోనికి మానసిక రాజ్యంగా వచ్చింది. నేను ఆ రాజ్య పౌరుడనుగా మారాను. ఆ రాజ్యాంగానికి కట్టుబడి ఉంటాను. ఈ భూమి మీద విశ్వాసిగా జీవిస్తుండగానే ఆ రాజ్య పౌరునిగా జీవించే అవకాశం ఉంది. అలాగే జీవించాలని దేవుని కోరిక. నా మిగతా జీవితం ఆ రాజ్యం కోసమే! ఆ రాజ్యపౌరునిగా నేను జీవించినప్పుడు, నాకు జీతం, బహుమానం కూడా లభిస్తాయి. నా తాపత్రయం అంతా ఆ బహుమానం కోసమే! ఈ బహుమానం నా ఊహకు మించినది అని నా ప్రభువు చెప్పారు (1 కొరింథీ 2:9).

ఆ బహుమానం గూర్చిన ఆలోచనలే మన జీవితాన్ని, మనస్సును పూర్తిగా ఆక్రమించుకోవాలి. అప్పుడే మనం పలికే ప్రతి మాట, చేసే ప్రతి పని ఆ బహుమానం కొరకు పెట్టుబడిగా పెట్టగలం. ఈ అద్భుత బహుమానం ఈ లోకంలో దొరికే తాత్కాలిక సుఖాలను కాదనుటకు, తృణీకరించుటకు ప్రోత్సహిస్తుంది. నా సంపాదన, నా సంబంధాలు, నా కుటుంబ జీవితం, నా సామాజిక జీవితం అన్ని రంగాలను ఆ బహుమానం పైన గల మోజు ప్రభావితం చేస్తుంది. మన జీవితాన్ని ప్రభువు చిత్తాన్ని

*Continue...Page No. 12*



– ఫ్యామిలీ

# కుటుంబంలో స్త్రీ పాత్ర

కుటుంబంలో స్త్రీ రకరకాల పాత్రలను పోషిస్తుంది. ఆమె పుట్టినది మొదలుకొని జీవితాంతము వరకు దాదాపుగా ఏడు పాత్రలను పోషిస్తుంది. 1.కూతురు 2.సోదరి 3.భార్య 4.కోడలు 5.తల్లి 6.అత్త 7.ఉద్యోగిని. కుటుంబంలో స్త్రీ యొక్క పాత్ర ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉంది. మనము ఆమె యొక్క ఏడు పాత్రలను గమనిస్తే అర్థమవుతుంది.

**1.కూతురు:**

మన దేశంలో అయితే కూతురు పుటింది అంటే కొందరికి సంతోషం మరికొందరికి దు:ఖం లేక భయం కలుగుతుంది. అయితే క్రైస్తవ కుటుంబాలలో మాత్రము ఇలాంటి తారతమ్యాలు ఉండకూడదు ఎందుకంటే గర్భఫలం దేవుడిచ్చు బహుమానం అని కీర్తన 127:3 లో చూస్తాము. ఆయనకు తెలుసు మనకు ఎవరిని ఇస్తే మంచిది అని. కాబట్టి మనము దేవుడిచ్చిన బహుమానాన్ని ఆయనకు మహిమ కలుగునట్లుగా తల్లిదండ్రులు పెంచడానికి ఇష్టపడాలి. సాధారణంగా ఆడపిల్లలు ఊహ తెలిసినప్పటి నుండి తల్లికి ఇంటి పనులలో సహాయం చేస్తూ వారి చదువులలో ఇతర పనులలో రాణిస్తూ ఉంటారు. తల్లిదండ్రుల పట్ల ప్రేమ కలిగిఉంటూ వారి అనారోగ్య పరిస్థితులలో కూడా ఎంతో సహాయకరంగా ఉంటారు.

**2.సోదరి:**

సోదరిగా ఆమె తనకంటె చిన్నవారినైనా, పెద్దవారినైనా ఎంతో అప్యాయంగా చూస్తుంది. వారికి కావలసిన వాటిలో సాధ్యమైనంత సహాయాన్ని అందించడానికి ఇష్టపడుతుంది, కావలసినవి సమకూరుస్తుంది. అంతే కాకుండా చాలా జాగ్రత్తలను గురించి ఆలోచిస్తుంది. మోషే యొక్క సోదరిని చూస్తే అర్థం అవుతుంది.

మోషే తల్లి అతనిని జమ్ముపెట్టెలో యేటి ఒడ్డున పెట్టినప్పుడు అతని అక్క అతనికి ఏమి సంభవించునో అని తెలుసుకొనుటకు దూరంగా నిలిచియుండెను (నిర్గమ 2:3–4). ఫరో కూమార్తె ఆ పిల్లవానిని చూచి కనికరపడి తీసుకున్నప్పుడు, అతని అక్క ఫరో కుమార్తెతో అతనిని పెంచుటకు నీ కొరకు హెబ్రీ స్త్రీలలో ఒకదానిని పిలుచుకొని వత్తునా అని అడిగి, ఆమె తన తల్లిని తీసుకుని వచ్చి అప్పగించెను (నిర్గమ 2:6–8). ఈ విషయాన్ని గమనించినప్పుడు ఒక సోదరిగా తన తమ్ముని కోసం ఆమె ఎంత జాగ్రత్త వహించిందో మనకు అర్థం అవుతుంది.

**3.భార్య:**

క్రొత్త నిబంధన గ్రంథంలో భార్యభర్తల మధ్య సంబంధం ఒక గొప్ప మర్మము. పౌలు మరియు ఇతరుల రచనలలో ఈ విషయం మనకు అర్థం అవుతుంది. బైబిల్ గ్రంథంలో భార్యకు నిర్ణయించిన విధులను అర్థం చేసుకొనుటకు ప్రయత్నం చేద్దాం!

**ఎ)భర్తకు సహకారినిగా ఉండుట:**

ఆది 2:18 ను చూచినప్పుడు, నరుడు ఒంటరిగా ఉండుట మంచిది కాదు అని గుర్తించి, ఒక సాటియైన సహకారిని చేయుదునని దేవుడు నిర్ణయించినట్లు తెలుస్తుంది. సహాయము అను పదం భార్యల విషయమై వాడబడినది గనుక భర్తల జీవితాలలో వారు ఎంతో మంచిని చేయగల శక్తి కలిగి ఉన్నారని అర్థమవుతుంది. దేవుడు ఉద్దేశించిన ప్రకారం అన్ని విషయాలలో భర్త సంపూర్ణంగా ఎదుగుటకు భార్య సహాయకురాలిగా ఉండడం ఎంతో అవసరం.

**బి)భర్తను గౌరవించుట:**

ఎఫెసీ 5:33 ప్రకారం 'భార్య అయితే తన భర్తయందు భయము కలిగి యుండునట్లు చూచుకొనవలెను' అంటే భర్తను హెచ్చించాలి, మర్యాదను అందించాలి, అతని మాటను గౌరవించాలి మరియు అతని శీలమును ప్రశంసించడం, అతని అవసరాలు, విలువలను గుర్తించడం అందులో భాగమై ఉన్నవి. అయితే కొందరు తమ భర్తలు చేసే ప్రతి పనిలో లోపాలు ఎంచుచు అతిగా విమర్శిస్తుంటారు. తన భర్తను ఎంత గౌరవిస్తే ఆమె అంత గౌరవాన్ని సమాజంలో పొందగలుగుతుంది. తన పిల్లలు కూడ తండ్రిని, పెద్దలను గౌరవించడం నేర్చుకుంటారు.

**సి)భర్త యొక్క నాయకత్వానికి లోబడి ఉండుట:**

1 పేతురు 3:1 ప్రకారము క్రీస్తు తండ్రియైన దేవునికి లోబడినట్లు, సంఘం క్రీస్తునకు లోబడినట్లు, భార్య కూడ తన భర్తకు లోబడి ఉండాలి లేక విధేయత చూపాలి. ఇది ఇష్టం లేకుండా, దిక్కులేదు కాబట్టి చేసే పని కాదు. కాని, సంపూర్ణ సంకల్పంతో, దేవుని ఏర్పాటును అంగీకరిస్తూ నేరవేర్చే కార్యం. దీనిలో హక్కుల ప్రస్తావన రాదు. భార్య ఒత్తిడికి గురి కాకుడదని సంతోషముగా జీవించాలని

దేవుడు మలిచిన మార్గం.

**డి)ఇంటి పనులను చక్కగా నేరవేరుస్తుంది:**

ఇంటిని చక్కగా తీర్చిదిద్దడం, పిల్లలను శుభ్రంగా ఉంచడం, మంచి వంటకాలు చేసి భర్తను, పిల్లలను తృప్తిపరచడం అంతేకాకుండా సాధ్యమైనంత వరకు తాను అందంగా, నాజుకుగా ఉండడానికి ప్రయత్నం చేయడం మొదలగునవి నిర్వర్తిస్తుంది.

**ఇ)సునిశితత్వం:**

భర్త యొక్క లైంగిక అవసరాలను గుర్తించగలిగిన సునిశిత గుణం కలిగి తదనుగుణంగా స్పందిస్తుంది.

**ఎఫ్)జ్ఞానవంతురాలుగా ఉండాలి:**

సామె 14:11, జ్ఞానవంతురాలు తన భర్తను, పిల్లలను కట్టేదిగా ఉంటుంది. తన మాటలలో, పనులలో వారిని కనిపెడుతు ధన్యురాలనిపించుకొంటుంది (సామె 31:26-28). డబ్బు ఖర్చు విషయంలో కోరికల కంటే అవసరాలకే ప్రాధాన్యమిస్తుంది. ఎప్పుడు ఇంటికి వెళ్దామా అనే ఆనందకరమైన వాతావరణాన్ని ఇంటిలో ఏర్పరుస్తుంది

**జి)దేవుని సేవలో సహకరించాలి:**

భర్త యొక్క సేవా బాధ్యతలలో ప్రార్థన ద్వారా ఆత్మీయ సహకారమివ్వాలి. విద్యార్థులు మరియు గ్రాడ్యుయేట్ల కొరకు గృహాన్ని తెరిచి ఉంచాలి. తన ఇంటిలో దేవుని సన్నిధి నిత్యం ఉండాలని, వచ్చిన ప్రతి వారు మేలు పొందాలని ఆశించాలి. విచక్షణ జ్ఞానం కలిగి ఆతిథ్యమివ్వాలి. విద్యార్థుల జీవితాలను కట్టే ప్రయత్నంలో భర్తతో కలిసి ప్రయాసపడాలి. ఇంట్లో కూతురు ఉంటే, ఆమె కాబోయే భార్య అని యెరిగి మాదిరికరమైన జీవితం జీవించాలి.

**4.కోడలు:**

భారతదేశంలో కోడలు అనేది అతి క్లిష్టమైన సంబంధాలలో ఒకటి. కుటుంబంలో అత్తామామలతో కలసి జీవించడం అనేది పెద్ద సవాలు. కాని క్రైస్తవ కుటుంబంలో ఇది పెద్ద సవాలు ఏమీ కాదు. ఎందుకంటే, క్రీస్తు మనలను ప్రేమించినట్లుగా మనము అత్తామామలను కూడా ప్రేమిస్తే కుటుంబాలలో నెలకొని ఉన్న ఘర్షణ తీవ్రతను తగ్గించవచ్చు. అన్నీ పరిస్థితులలో ప్రేమించడం అలవాటు చేసుకోవాలి, నేర్చుకోవాలి. ఏ స్త్రీ అయితే తన అత్తతో 'నయోమి-రూతుల' స్నేహాన్ని అలవరచుకొనునో (రూతు 1:15-17) వారి ఇద్దరి జీవితాలు ఆశీర్వదింపబడి భర్త యొక్క పాత్ర సులభతరం అవుతుంది. నీ అత్తతో నీకు సమస్య ఉందా? అయినా తిరస్కరించవద్దు, విసుకుగా మాట్లాడవద్దు, విమర్శించవద్దు, విసుగుచెందవద్దు కాని ప్రేమించు. ఇది దేవుని విధానం. ఇది చెప్పడానికి సులభం కాని చేయుటకు సులభం కాదు కాని దేవుని సహాయంతో సాధ్యం అవుతుంది.

స్వంత తల్లిదండ్రులను ఎక్కువగా చూడడం, అత్తమామలను తక్కువగా చూడడం సమాజంలో స్వభావసిద్ధంగా ఉంది. అయితే మనము మాత్రము రెండు వైపుల తల్లిదండ్రులను సమానంగా చూసే మంచి దృక్పథం అలవాటు చేసుకోవాలి. అత్తమామల గురించి చెడుగా ఎవ్వరితో కూడ మాట్లాడకూడదు. నీ భర్త పిల్లల మనస్సులను పాడుచేయకు. ఆస్తుల విషయాల్లో నీ నోరు మెదపవద్దు (హెబ్రీ 10:34). దేవుని మీద పూర్తిగా ఆధారపడితే నీకు కావాలసిన పోషణ నడిపింపు నీకు లభిస్తుంది.

వృద్ధులైన అత్తమామలు తీర్చలేని కోరికలు కోరినప్పుడు ప్రార్థనా పూర్వకంగా ,జ్ఞానయుక్తంగా ఎదుర్కోవాలి. వాక్యానుసారమైన నియమాలు పాటిస్తున్నప్పటికీ కొందరు వారి అత్తమామల ద్వారా దు:ఖకరమైన పరిస్థితుల నుండి వెళ్ళవలసిరావచ్చు, వాటికి వెంటనే పరిష్కారము లేకపోవచ్చు కాని కోడలు ఆత్మీయ జ్ఞానము కలిగి అన్ని విషయాలలో ప్రభువు మనస్సు ఎరుగవలెను. అత్తమామలతో ఒకవేళ సంభాషణ తగ్గిపోతే, వారితో ఎవరు సన్నిహితలంగా ఉంటారో వారి సహాయంతో తిరిగి సంబంధం నెలకొల్పుకోవాలి.

**5.తల్లి:**

కుటుంబంలో తల్లి పాత్ర ఎంతో ప్రాముఖ్యమైనది, ఎందుకంటే తల్లి ఒడి పిల్లలకు మొదటి పాఠశాల. తల్లి నవమాసాలు మోసి కనిన తరువాత వారిని ఒడిలో పెట్టుకుని వారి ఆకలి తీర్చడమే కాదు వారికి ఎన్నో పాఠాలు కూడా నేర్పిస్తుంది. తల్లి పిల్లలకు కావలసిన ప్రతి అవసరాన్ని తెలుసుకుని తన భర్తతో ఆలోచన చేసి వారి యొక్క అవసరాలు తీర్చడానికి ప్రయత్నం చేస్తుంది. వారికి సమస్యలలో చక్కటి సమాధానాలు మరియు సలహాలను ఇస్తుంది. వారి సమస్యలను తన భర్తతో పంచుకుంటుంది. ముఖ్యంగా పిల్లలకు దేవుని సంగతులను తన అనుభవంలో నుండి పంచుకుని వాటిని నేర్పిస్తుంది. దేవుని యందు భయభక్తులలో పెంచుతుంది. ఉదా: సూసన్న తన 12 మంది పిల్లల్ని ఎంతో చక్కగా పెంచినట్లు చూస్తాం. ఆమె ప్రార్థన ద్వారా తన పిల్లలు ఎంతో క్రమశిక్షణతో బ్రతకడమే కాదు, కొందరు సేవకులయ్యారు. కాబట్టి ప్రతి తల్లి కూడా అలా పెంచడానికి ఎంతో ప్రయత్నం చేయాలి.

**6.అత్త:**

నయోమి తన కోడలి గురించి ఆలోచించిన విధానము ఎంతో బాగుంది (రూతు 1:8-15). ఇక్కడ తన కోడలు యొక్క అవసరాన్ని చూచి ఎంతో చక్కగా స్పందించినట్లుగా చూస్తాము. అలాంటి ప్రేమ మరియు మనస్సు కూడా మన కోడళ్ళ మీద కలిగి ఉండాలి. అత్తలు తమ కూతుళ్లను చూసినట్లుగా తమ కోడళ్ళను చూడడం, ప్రేమించడం చేయాలి. వివాహమైన పిల్లలను పెద్దలుగా భావించి వారికి ఆ స్థాయిని కల్పించడం ద్వారా బైబిల్‌లో చెప్పబడిన 'విడుచుట' అనే నియమమును పాటించే విధంగా అత్తమామలు/తల్లిదండ్రులే ప్రోత్సహించాలి. ఈ నూతన పాత్రలో సఫలీకృతులగుటకు తల్లి/అత్త వారి పిల్లలు ఇక ఏమాత్రం వారికి బాధ్యులు కారని వారి పిల్లలపై ఏ పెత్తనం చెలాయించే అధికారం వారికి లేదని అర్థం చేసుకోవాలి.

**7.ఉద్యోగిని:**

స్త్రీలలో కొందరు బైబిల్‌లో నుండి ప్రిస్కిల్లను ఉదాహరణగా తీసుకుని ఉద్యోగం చేయాలని ఆశపడతారు. అయితే ప్రిస్కిల్ల తన భర్తతో పాటు డేరాలు కుట్టడంలో సహాయం చేయడమే కాక, దేవుని వాక్యాన్ని సహితం బోధించేది. వీరిద్దరు ఒక బృందంగా ఆ వ్యవస్థను ఎంతో చక్కగా నిర్వహించారు. ఇది వాళ్ళ వైవాహిక జీవితంకు ఎటువంటి అవరోధం కలిగించలేదు. అయితే ఈ రోజుల్లో ఉన్నటువంటి పరిస్థితులను మన గమనంలోనికి తీసుకుని అందులో ఉన్నటువంటి లాభనష్టాలను గమనిద్దాం.

**ఎ)లాభాలు:**

ఆర్థికంగా తమ పిల్లలకు, భర్తలకు సహాయకంగా ఉండడానికి చాలా మంది స్త్రీలు బయట ఉద్యోగం చేయడానికి ఇష్టపడతారు. భార్యభర్తలిరువురికి ఉద్యోగాలుంటే ఆర్థికంగా మెరుగ్గా ఉండగలరు. మేచి సౌకర్యాలను, వసతులను కలిగి ఉండగలరు. పిల్లలకు మెరుగైన విద్యను ఇవ్వడానికి మంచి పాఠశాలలో చేర్పించగలరు. బయట ఉద్యోగం చేసే స్త్రీలలో ఆత్మవిశ్వాసం కలగే అవకాశం ఉంటుంది. ఇంటి పనిని క్రమబద్ధంగా చేయడం నేర్చుకోవడమే కాకుండా మరింత సమర్ధవంతంగా పనిచేయగలదు.

ఇంటిపనికే పరిమితమయిపోతే సామర్థ్యం గల స్త్రీలకు నిరుత్సాహం వస్తుంది. ఉద్యోగం చేసే అనేక మంది స్త్రీలు పరిచర్యలో పాల్గొంటూ దేవుని మహిమ నిమిత్తం చేస్తారు. అంతకంటే ముఖ్యంగా తన భర్త, పిల్లలు మరియు ఇంటి పనులను ప్రధాన బాధ్యతగా పరిగణించడంలో జాగ్రత్తపడాలి.

పెళ్ళి తరువాత కొందరు ఉద్యోగాలు మానుకోవడం కూడ గమనించగలం. అదే మంచి నిర్ణమం అని తలంచో లేక భర్తలు అంగీకరించకో మానేస్తారు. మరి కొందరు పిల్లలు పుట్టాకా వారి ఆలనా పాలనా చూసుకోనే వాకు లేక తాను శ్రద్ధ తీసుకోవాలనే ఉద్దేశంతో ఉద్యోగం మానేస్తారు.

**బి)నష్టాలు:**

ఉద్యోగం చేసే అనేకమంది స్త్రీలు తమ భర్తలకు, పిల్లలకు చాలినంత సమయం కేటాయించలేరు. వాళ్ళ గృహాలు అందంగా, పరిశుభ్రంగా పెట్టుకోలేరు. అలసిపోయి ఇంటికి చేరి, భర్త, పిల్లలు తమ సమయాన్ని ఏకాగ్రతను కోరుకుంటే చిరాకుపడుతుంటారు. అ విధంగా ఆ కుటుంబం నిర్లక్షానికి లోనవుతుంది. పిల్లలు చెప్పే సంగతులు వినడానికి సమయం ఇవ్వకపోవడంతో వారు చెడు మార్గాలలో జీవించే అవకాశం ఉంది. దేవుని యొక్క వాక్యాన్ని ధ్యానించడానికి ఎక్కువ సమయం కేటాయించ లేకపోవచ్చు. కాబట్టి వారు వారి పిల్లలు కూడా ఆధ్యాత్మికంగా నులివెచ్చగా తయారవుతారు. కాబట్టి భార్యభర్తలిద్దరు ప్రార్ధనా పూర్వకంగా దేవుని వైపు చూస్తూ ఆయన చిత్తమును కనుగొని ముందుకు సాగడం మంచిది.

కుటుంబంలో స్త్రీ యొక్క పాత్ర ఎంతో ప్రాముఖ్యమైనది కాబట్టి ప్రతి పురుషుడు స్త్రీలను గౌరవించడం, వారిని సన్మానించడం, ప్రేమించడం, ప్రోత్సాహించడం చేస్తే **కుటుంబం ఎంతో సంతోషంగా, సమాధానంగా ఉంటుంది.**

**-సహో.సుదర్శన్ కుటుంబం,** వస్థలిపురం.

*Continued...Page No. 9*

**విశ్వాసి భాగ్యము**

చేయడానికి పెట్టుబడి పెట్టడానికి ప్రోత్సాహం ఇక్కడి నుండే వస్తుంది (ఉదా॥ మోషే. హెబ్రీ 11:24-27).

**ముగింపు:**

ఈ అద్భుతమైన ఐక్యతను ప్రభువు కలుగజేసి మనలో చేసిన, చేయుచున్న, చేయబోవు గొప్ప కార్యాలను తలపోసుకుంటు మన ప్రభువుని ఆరాధించుదాం. ద్వి.కా 33:29 లో దేవుని ప్రజలైన ఇశ్రాయేలును ఐగుప్తు నుండి విడిపించి వాగ్దాన దేశానికి చేర్చిన ప్రభువును స్తుతిస్తూ వ్రాయబడిన మాటలు మనకు కూడ వర్తిస్తాయి. "ఇశ్రాయేలు నీ భాగ్యమెంత గొప్పది? యెహోవా రక్షించిన నిన్ను పోలిన వాడెవడు? ఆయన నీకు సహాయకరమైన కేడెము. శత్రువులు నీకు లోబడునట్లు... వారి ఉన్నత స్థలములను త్రొక్కుదువు.

ఇది మన విషయంలో నిజము కాదా! రక్షింపబడిన విశ్వాసీ, దేవునితో ఐక్యసరచబడిన విశ్వాసీ నీ భాగ్యమెంత గొప్పది! ప్రభువు రక్తములో కడుగబడిన, రక్షింపబడిన నిన్ను పోలినవారెవరు? ప్రియ విద్యార్థి మరియు గ్రాడ్యుయేట్ ఎంత గొప్ప భాగ్యమునకు వారసుడవు, వారసురాలవు అయ్యావు?

**- సహో.డేవిడ్ రాజ్‌కుమార్,** గుంటూర్.



# ప్రేమక్క మరియు షెర్లీ అక్కల త్యాగపూరిత పరిచర్య

## (యు.ఇ.యస్.ఐ పయనీరింగ్ లేడీ స్టాఫ్)

1954 లో ప్రారంభించబడిన యు.ఇ.యస్.ఐ, 1969 వ సంవత్సరానికంతా దేవుడు పరిచర్యను ఎంతో వృద్ధి చేసాడు. పలు స్థలాలలో ఇ.యు లు శరవేగంగా స్థాపించబడుతూ, స్టూడెంట్స్ సహవాసంగా కూడి దేవుని వాక్యాన్ని ధ్యానించడం ఆరంభమయ్యింది. ఆ సమయంలో గర్ల్స్ పరిచర్యలో సహాయం చేయడానికి సీనియర్ లేడి గ్రాడ్యుయేట్ల అవసరం ఏర్పడింది. అప్పటి వరకు గర్ల్స్ మధ్య పనిచేసిన కొందరు పరిచర్యను వదలి వెళ్లిపోవడంతో లేడి స్టాఫ్ కొరత ఏర్పడింది. గర్ల్స్ ను కౌన్సిల్ చేసే అవకాశం మెన్ స్టాఫ్‌కి గాని , మెన్ గ్రాడ్యుయేట్లకు లేకపోవడంతో వారంతా కలిసి ప్రార్థించారు. "విరిగిన రెల్లును అతడు విరువడు..." యెషయా 42:3 వాక్యం ద్వారా దేవుడు వారికి వాగ్దానాన్ని ఇచ్చాడు. 1969 లో సిస్టర్. ప్రేమా ఫెన్, 1972 లో సిస్టర్ షెర్లీ క్రిష్టాఫర్ లేడీ స్టాఫ్ గా యు.ఇ.యస్.ఐ లో జాయిన్ అయ్యారు. గర్ల్స్ మినిస్ట్రీ భారతదేశంలో స్థిరపడడానికి వారు ఎంతో కృషి చేసారు.

### సిస్టర్.ప్రేమా ఫెన్:

తన 19వ ఏట దేవుని వాక్యం ద్వారా తానూ పాపినని గ్రహించి, క్రీస్తును తన హృదయం లోనికి ఆహ్వానించింది. ఒక గ్రాడ్యుయేట్ పరిచయం చేయగా మధురైలో తాను చదివే లేడి డోక్ కళాశాల లో జరిగే ఇ.యు బైబిల్ స్టడీకి హాజరు అయ్యింది. ఆ సమయంలో ఆమెకు ఇ.యు గురించి తెలియదు. ఆ తరువాత తమిళనాడు లోని పాలాయంకొట్టాయి లోని శార టక్కర్ కాలేజీ నందు తన తోటి అధ్యాపకురాలు నిర్మల మహరాజ్ ద్వారా యు.ఇ.యస్.ఐ పరిచర్య పరిచయం అయ్యింది. ఆమె సిస్టర్.ప్రేమా ను ఒక ప్రార్థన సమావేశానికి ఆహ్వానించింది. అక్కడి ప్రసంగీకుని ద్వారా విద్యార్థుల గురించి ప్రత్యేక ప్రేమను దేవుడు ఆమె హృదయంలో పెట్టాడు. ఆ తరువాత 3 సం॥రాలు ఆ కాలేజీలో పనిచేస్తూనే అనేక మంది విద్యార్థినీలను దేవుని వైపుకు నడిపించడానికి మరియు వారిని దేవునిలో ఎదిగింపజేసి కట్టడానికి అనేక గంటలు సమయాన్ని వెచ్చించింది.

1969లో తిరుచ్చి లో జరిగిన ఇ.జి.యఫ్ కాన్ఫెరెన్స్ లో బ్రదర్.పి.టి.చాందపిళ్ళ యు.ఇ.యస్.ఐ లేడీ స్టాఫ్ యొక్క అవసరం గురించి మాట్లాడారు. ఆయన సిస్టర్. ప్రేమాను ప్రార్థనలో కనిపెట్టి దేవుని చిత్తాన్ని తెలుసుకోవలసిందిగా ప్రోత్సహించారు. దాదాపు 3 నెలలు ప్రార్థించిన పిమ్మట దేవుడు తనకు అనేక వాక్యాల ద్వారా సేవకు నడిపిస్తున్నట్లుగా ఆమెకు క్లియర్‌గా అర్థమయింది. కీర్తనలు 45:10 ద్వారా ఆమె లోని భయాలన్నీ నివృత్తి అయినాయి. ఆ సమయంలో ఆమె తండ్రి గారు అప్పుడే క్యాన్సర్ నుండి కోలుకుంటున్నారు. తల్లిదండ్రుల నుండి అనుమతి వస్తుందా లేదా అనే అనుమానం ఉన్నా తన స్నేహితులు మరియు సహోద్యోగుల ప్రార్థనా సహకారంతో అడుగు ముందుకు వేసారు. అక్టోబరు 1969లో స్టాఫ్ వర్కర్‌గా చేరారు. అప్పటి నుండి తాను 1998లో రిటైర్ అయ్యేవరకు అనేక పరిస్థితులను ఎదుర్కొన్నా ఆత్మ ప్రబోధనకు లోబడి అవివాహితగానే పరిచర్య చేస్తూ దానిని దేవుని బహుమతిగా భావించారు. ఆమె తన పిలుపు విషయమై ఎన్నడూ బాధపడలేదు.



స్టాఫ్‌గా చేరిన తరువాత దేశంలోని అనేక ప్రదేశాలకు ప్రయాణించడానికి, తన తలాంతులను దేవుని మహిమార్థమై ఉపయోగించడానికి దేవుడు సహాయం చేసాడు. స్టాఫ్ వర్కర్లకు, గ్రాడ్యుయేట్లకు, స్టూడెంట్స్‌కు జరిగే చిన్న లేదా పెద్ద క్యాంప్‌లలో బోధించడానికి, 'ఇవాంజిలికల్ స్టూడెంట్' మరియు 'అవర్ లింక్' అనే పత్రికలకు ఎడిటర్‌గా పనిచేయడానికి, ఉమెన్ సెక్రటరీగా లేడీ స్టాఫ్ వర్కర్ల ప్రయాణాలను కోఆర్డినేట్ చేయడానికి, యు.ఇ.యస్.ఐ ఎక్సిక్యుటివ్ బోర్డులో పనిచేయడానికి దేవుడు సిస్టర్.ప్రేమా ను పరిచర్యలో విరివిగా వాడుకున్నాడు. 29 సం॥రాలు స్టాఫ్‌గా యు.ఇ.యస్.ఐ లో వివిధ విభాగాలలో తన సేవలను అందించి ప్రస్తుతం మధురైలో తన విశ్రాంత జీవితాన్ని గడుపుతున్నారు సిస్టర్.ప్రేమా ఫెన్.

### సిస్టర్.షెర్లీ క్రిష్టాఫర్:

సింగిల్ లేడీ స్టాఫ్ మద్రాస్‌లోని వైడబ్ల్యుసిఏ హాస్టల్‌లో నివసించేవారు. వారు కలిసి పనిచేయడంలో ఆనందించేవారు. ఒకరి తలాంతులను, బలహీనతలను

అర్థం చేసుకొని ఒకరినొకరు ప్రోత్సహించుకుంటూ పనిచేసేవారు. కొన్నిసార్లు వారి మధ్య మనస్పర్థలు వచ్చినప్పటికీ సహవాసంలో లోబడుటను నేర్చుకుంటూ, క్షమించుకుంటూ ముందుకుసాగారు.

గర్ల్స్ పరిచర్య అభివృద్ధి చెందసాగింది. వారికి ట్రైనింగ్ క్యాంప్‌లు కూడా నిర్వహించబడినాయి. కోటగిరిలో జరిగిన అటువంటి ఒక గర్ల్స్ క్యాంప్ కు మైసూర్ లో టీచర్‌గా పనిచేస్తున్న మిస్. షెర్లీ క్రిష్టాఫర్ అటెండ్ అయ్యింది. లేడీ స్టాఫ్‌గా పరిచర్య చేయడానికి పరిచర్య పిలుపును ఇచ్చినప్పుడు ఆమె ఆ పిలుపును స్వీకరించింది. ఒక ప్రముఖ పాఠశాలలో సైన్స్ టీచర్‌గా పనిచేస్తున్న తను ఉద్యోగాన్ని వదిలి దేవుని ఉన్నతమైన పిలుపును నెరవేర్చాలనే దృఢమైన నిశ్చయంతో 1972లో యు.ఇ.యస్.ఐ నందు స్టాఫ్ గా చేరింది. అనేక యవ్వన స్త్రీలను ప్రభువు కొరకై కట్టి వారి జీవితాలలో దేవుని ఆశీర్వాదాన్ని తీసుకొని రావడానికి ఆమెను దేవుడు పరిచర్యలో ఎంతగానో వాడుకున్నాడు. స్టాఫ్ వర్కర్‌గా ఆమెకు అనేక బాధ్యతలు ఉండేవి. ఉమెన్స్ మినిస్ట్రీని కోఆర్డినేట్ చేయ్యడం, గర్ల్స్ క్యాంప్స్‌కు డైరెక్టర్‌గా వ్యవహరించడం, లేడీ కాన్ఫెరెన్స్‌లు మరియు సెమినార్‌లు నిర్వహించడం, ఇతర విశ్వాసాల నుండి వచ్చిన వారిని నడిపించడం, సియంటిసి, ఎల్టి క్యాంప్ మొదలగు నేషనల్ లెవల్ క్యాంప్స్ నడిపించడమే కాకుండా యు.ఇ.యస్.ఐ ట్రైనింగ్ మాన్యువల్‌ను కూడా సిద్ధం చేసేవారు.

ఆమె ప్రజలతో అర్థవంతంగా సమయాన్ని గడపడానికి ఇష్టపడేవారు. ఒక పూరి గుడిసెలో ఒక యౌవన బాలికతో కలిసి వారు ఇచ్చిన ఆహారాన్ని తీసుకుంటూ గడిపిన సమయాన్ని ఎంతో విలువైనదిగా భావిస్తారు. వారు పేదవారుగా, నిరుత్సాహములో ఉన్నప్పటికీ దేవుని వాక్యాన్ని తెలుసుకోవాలన్న వారి ఆసక్తి ఆమెకు ఎంతో ప్రోత్సాహకరంగా ఉండేది. వైడబ్ల్యుసిపి హాస్టల్‌లో లేడీ స్టాఫ్ సహవాసంలో గడిపిన సమయం ఎంతో మధురమైనదిగా ఆమె జీవితంలో నిలిచిపోయింది.

స్టాఫ్ వర్కర్‌గా చేరకముందే యు.ఇ.యస్.ఐ యొక్క ఫైనాన్షియల్ పాలసీ ఆమెను ఎంతో ఆకట్టుకుంది. స్టాఫ్‌గా చేరిన తరువాత తమ శాలరీలో ఎక్కువగా కట్ అయినప్పటికీ దేవుడు చేసిన అద్భుతాలు ఆమెను అబ్బురపరచేవి. దేవుడు తన కృపతో వారి ప్రతీ అవసరాన్ని తీర్చేవాడు. దేవునితో 'తక్కువ కూడా సాధ్యమే' అనే విషయాన్ని ఆమె నేర్చుకోగలిగింది. నేషనల్ స్టాఫ్‌గా వారు అనేక ప్రదేశాలకు ప్రయాణించవలసి వచ్చినప్పుడు ఇతర స్టాఫ్ సహకారము ఎంతో ప్రోత్సాహకరముగా ఉండేది. రెండవ తరగతిలో ప్రయాణిస్తూ, కాన్ఫరెన్స్‌లు మరియు క్యాంప్‌లకు సిద్ధపడడం ఒక్కోసారి అలసటగా అనిపించేది. కొన్ని సందర్భాలలో ప్రయాణాలలో నీరు కూడా దొరికేది కాదు. కాని ప్రతి ప్రయాణం తరువాత ఆ ఇబ్బందులకు ప్రతిగా దేవుడు ఇచ్చే పరిహారం ఎంతో గొప్పగా ఉండేది.

తాను నడిపించిన యవ్వనస్తులు అనేకులు ఇప్పుడు ఆయన శిష్యులుగా ఇతరులను ఆయన కొరకు సంపాదించడం ఆమెకు ఎంతో తృప్తిని, సంతోషాన్ని కలుగజేసింది. కొందరు స్టాఫ్ వర్కర్లుగా, ఇతర వృత్తులలో దేవుని కొరకై నాయకులుగా వాడబడుతున్నారు. మన దేశంలో సమాజాన్ని, సంఘాన్ని ప్రభావితం చేయగల సత్తా యు.ఇ.యస్.ఐ కి ఉంది. యు.ఇ.యస్.ఐ ఉద్యమం పెరిగే కొలది ఈ విషయంలో జాగ్రత్తగా ఉంటే మంచిదని సిస్టర్. షెర్లీ భావిస్తారు. వీలైనంతగా కమిటీలు, లెక్కలు, రిపోర్టులను తగ్గించి బోధనకు, తర్ఫీదుకు సమయాన్ని ఇవ్వాలి. మూస విధానంలో స్టూడెంట్స్ మరియు గ్రాడ్యుయేట్స్‌కు ట్రైనింగ్ ఉండకుండా అవసరానికి తగినట్టుగా వారికి తర్ఫీదు ఇవ్వాలి. వ్యక్తిగత, అక్కడి ప్రజల, ప్రాంత అవసరాలను దృష్టించాలి. మన జీవనశైలి ద్వారా సువార్త ప్రకటించాలి. గ్రాడ్యుయేట్లు విద్యార్థి పరిచర్యలో చురుకుగా పాల్గొనాలంటే వారికి మెంటరింగ్ అవసరము. మనము ఏదైనా పొందుకున్నప్పుడే దానిని అందించగలము. ఈ విధానాన్ని గుణాత్మకంగా (క్వాలిటేటివ్) జరగాలని ఆమె అభిప్రాయపడతారు.

తన తోటి లేడీ స్టాఫ్ సిస్టర్. విజయ పర్మార్ మరియు ప్రేమా ఫెన్ లతో కలసి ఆమె బైబిల్ స్టడీకి ఉపయోగపడే చక్కని పుస్తకం 'లెట్ ద బైబిల్ స్పీక్' ను రచించారు. స్టాఫ్‌గా రిటైర్ అయ్యి ప్రస్తుతం తన స్వస్థలమైన మైసూర్ నందు విశ్రాంత జీవితాన్ని గడుపుతున్నారు సిస్టర్. షెర్లీ క్రిష్టాఫర్. దేవుని సేవకై తమ యౌవన జీవితాన్ని అర్పించి, యు.ఇ.యస్.ఐ నేషనల్ స్టాఫ్ గా దాదాపు మూడు దశాబ్దాల పాటు గర్ల్స్ పరిచర్యలో, సాహిత్య విభాగంలో ఎనలేని కృషి చేసారు ఈ ఇద్దరు పయనీరింగ్ స్టాఫ్. తెలుగు రాష్ట్రాల గ్రాడ్యుయేట్లంతా వారిని ప్రేమక్క మరియు షెర్లీ అక్క అని ఆత్మీయంగా పిలుచుకుంటారు. దేవుని పిలుపుకు లోబడి అంకితభావంతో వారు చేసిన పరిచర్య భావితరాలకు బాటలు వేసిందనడంలో సందేహం లేదు. వీరి స్ఫూర్తితో ఇంకా ఎందరో సింగిల్ గ్రాడ్యుయేట్లు పూర్తికాల పరిచర్యకు రాగలరని ఆశిస్తున్నాను.

(పై వ్యాసం యు.ఇ.యస్.ఐ నేషనల్ మంత్లీ ప్రేయర్ లెటర్ 'ఇన్ టచ్' లో ప్రచురింపబడిన ఇంటర్వ్యూల ఆధారంగా వ్రాయబడింది)

**– సహోదరి. రూత్ వినయ్,** రంగారెడ్డి జిల్లా.

# మెతుకుసీమ చరిత్రలో సిద్ధిపేట

**– ఫోకస్**





సిద్ధిపేట... పేరు వినగానే తెలంగాణ రాష్ట్రంలో వేగంగా విద్య, వాణిజ్య, క్రీడాపరంగా వికసిస్తున్న ప్రాంతంగా అభివర్ణించబడుతుంది. మెదక్ జిల్లాలో రెవెన్యూ డివిజన్‌గా సిద్ధిపేట తాలూకా ఉండేది. ప్రస్తుతం నవ తెలంగాణ రాష్ట్రంలో సిద్ధిపేట ప్రత్యేక జిల్లాగా ఏర్పడింది. 12 డిగ్రీ మరియు పి.జి, 2 ఇంజనీరింగ్, 15 జూనియర్, 2 పాలిటెక్నిక్, 2 మెడికల్ కళాశాలలు, 1 అగ్రికల్చర్ యూనివర్సిటీ ఉన్నాయి. దాదాపు 50 వేల మంది విద్యార్థులు ఈ కళాశాలల్లో విద్యను అభ్యసిస్తున్నారు.

1984 సం॥లో సహో. ఎ.యస్.ఐజక్ గారు సి.యస్.ఐ సంఘం ద్వారా మరియు సహో. విజయరాజు గారి చొరవతో సిద్ధిపేటలో యు.ఇ.యస్.ఐ పరిచర్యకు మొదటి అడుగులు వేయబడ్డాయి. 1994 తరువాత వచ్చిన స్టాఫ్ సహో.ఆశీర్వాదం, సహో.సుధీర్ కుమార్ గడ్డం, సహో.ఉదయ్ భాస్కర్ మరియు సహో.బ్రహ్మయ్య గారు సిద్ధిపేట పరిచర్య నిమిత్తం ప్రేయర్ వాక్స్ చేస్తూ కృషి చేసారు. 2008లో కొండవాక మెదక్ ఇంజనీరింగ్ కళాశాలలో మరియు డిగ్రీ కళాశాలలో పరిచర్య విషయంలో సహో.లక్ష్మణరావు (యం.ఆర్వో) కుటుంబం, సహో.అప్పారావు కృషి చేసారు. మొదటి సారిగా మెదక్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇ.యు కమిటీ ఏర్పడింది. 2013 వరకు పరిచర్య కొండపాక మెదక్ ఇంజనీరింగ్ కాలేజ్‌లో జరుగుతూ వచ్చింది. తరువాత సీనియర్ స్టూడెంట్స్ కొరత వల్ల పరిచర్య కుంటుపడింది. 2015లో స్టాఫ్ సహో.ఓబులేసు మరియు మెదక్ పయనీరింగ్ సెల్ లోని సింగిల్ గ్రాడ్యుయేట్స్ క్రమంగా సిద్ధిపేటలో ప్రేయర్ వాక్స్ చేసారు. 2017లో స్టాఫ్ సహో.రవి కుమార్, 2018లో సహో.ప్రభాకర్ విద్యార్థులను కలుస్తూ ప్రేయర్ వాక్స్ చేసారు.

2018లో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ ప్రణాళికలో భాగంగా 10 ఫోకస్ ఏరియాస్ లో ఒకటిగా సిద్ధిపేటను ఎంపిక చేసింది. అక్కడి పరిచర్య నిమిత్తం రాష్ట్రంలోని అన్ని ఇ.యు, ఇ.జి.యఫ్‌లు దృష్టిసారించి సిద్ధిపేట కొరకు ప్రార్థించారు. 2018 డిసెంబర్ లో గ్రాడ్యుయేట్ హెల్పర్ సహో.సుధాకర్ వచ్చారు. స్థానికంగా ఉన్న సింగిల్ గ్రాడ్యుయేట్ సహో.నాగరాజు చొరవతో కొంత మంది గ్రాడ్యుయేట్స్ పరిచయం కాగా మొదటిసారిగా జనవరి 8, 2019 లో సిద్ధిపేటలో ఇ.జి.యఫ్ ప్రారంభించబడింది. తరువాత ఫిబ్రవరిలో విద్యార్థుల బైబిల్ స్టడీ పునఃప్రారంభించబడింది. మార్చి 2019 లో ఒక మిని ఈ–క్యాంపు నిర్వహించడానికి మరియు నూతన విశ్వాస విద్యార్థులు సహవాసంలో చేరడానికి ప్రభువు కృప చూపారు. స్టాఫ్ సహో.ప్రభాకర్ మరియు కొంతమంది గ్రాడ్యుయేట్స్ సిద్ధిపేటను దర్శిస్తూ పరిచర్య అభివృద్ధికి కృషి చేసారు.

క్రమంగా ఇ.జి.యఫ్ మరియు బాయ్స్ బి.బి.యస్ కొనసాగిస్తూ, గర్ల్స్ పరిచర్య కొరకు ప్రార్థించినప్పుడు ప్రభువు కృపను బట్టి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో డా.శ్రీవాణి గారి చొరవతో గర్ల్స్ ఇ.బి.యస్ ప్రారంభించడానికి, స్టూడెంట్ సహో.ప్రశాంత్ మరియు గ్రాడ్యుయేట్ సహో.చిరంజీవి గారి చొరవతో నూతనంగా ఇందుర్ ఇంజనీరింగ్ కాలేజ్ స్టూడెంట్స్ కొరకు ఇ.బి.యస్ ప్రారంభించడానికి దేవుడు సహాయం చేసారు.

ప్రస్తుతం క్రమంగా ఇ.జి.యఫ్ బైబిల్ స్టడీ, 1 బిబియస్, 2 ఇబియస్‌లు జరుగుతున్నాయి. 10 బాయ్స్, 5 గర్ల్స్, 2 ఫ్యామిలీస్, 3 సింగిల్ మెన్ గ్రాడ్యుయేట్స్ మరియు 2 సింగిల్ లేడి గ్రాడ్యుయేట్స్ పరిచర్యలో తోడ్పడుతున్నారు. మన ఈ బంగారు తెలంగాణ రాష్ట్రంలో ఆధునికత చేకూర్చుకొని శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మన సిద్ధిపేటలో విద్యార్థుల మధ్య పరిచర్య ప్రభువు కృపతో విస్తరించి అభివృద్ధి చెందునట్లు ఆశిద్దాం! ప్రార్థిద్దాం!


**ప్రార్థనాంశాలు:**

1. 2021 నాటికి ఇ.యు మరియు ఇ.జి.యఫ్ కమిటీలు ఏర్పడడానికి.
2. డిగ్రీ కళాశాల విద్యార్థినీలకు బైబిల్ స్టడీ ప్రారంభించుటకు.
3. ప్రభుత్వ మెడికల్ మరియు ఇందుర్ ఇంజనీరింగ్ కళాశాలల్లో బైబిల్ స్టడీస్ క్రమంగా కొనసాగునట్లు
4. గ్రాడ్యుయేట్స్ కొరత తీర్చబడునట్లు మరియు విశ్వాస విద్యార్థులు బైబిల్ స్టడీస్ తీసుకొనునట్లు
5. సిద్ధిపేట పరిచర్య అభివృద్ధి చెంది స్థిరపరచబడునట్లు ప్రార్థించండి.

**– సహో.డి.సుధాకర్,** స్టాఫ్ కో–ఆర్డినేటర్,
యు.ఇ.యస్.ఐ–టి.యస్ ఆఫీస్.

# Book Review

– Library




**Name** : **Becoming like Jesus**

**Author** : **Christopher J. H. Wright**

**Pages** : 127

**Publisher** : Langham Preaching Resources

**Price** : 810/-

**For Copies** : Amazon

This is a very interesting book. If you begin to read this book casually, the content of this book grips your attention and you will end up with great satisfaction. The book is about the fruit of the Spirit. Dr. Chris Wright presents the contents of the book in a very meaningful and systematic manner. Apostle Paul said that God's greatest desire and plan for us is to become like his Son, Jesus Christ. BUT HOW?

A man of God, John Stott prayed daily that God would bear the fruit of the Holy Spirit in his own life; a prayer clearly answered and evident in his Christlikeness. Chris Wright, a close friend of John Stott, reflects on all nine qualities that the Apostle Paul includes in the fruit of the Spirit in Galatians. Each chapter he deals on one fruit of the Spirit such as Love, Joy, Peace, Patience, Kindness, Goodness, Faithfulness, Gentleness and Self-control.

He shows how they are rooted in the character of God, first revealed in the Old Testament, and modelled and taught by Jesus. With applications to encourage biblical growth with depth, and questions at the end of each chapter, this is an ideal resource for preachers, study groups and personal reflection. Many people rightly stress the importance of the gifts, power and ministries of the Holy Spirit, but easily neglect Paul's command to live and walk by the Spirit and cultivate the fruit that only he can bear in our lives. Paying close attention to the beautiful and strong qualities that Paul includes in the fruit, and seeking daily to cultivate them with God's help, is surely one way we can become more and more like Jesus.

**– Bro.Dasari Rajesh**
Staff, Warangal



# ప్రార్థనాంశాలు
# మార్చి 2020

**ఈస్ట్ తెలంగాణా**

రీజనల్ కో–ఆర్డినేటర్ సహెూ. వేణు
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: ఖమ్మం – సహెూ. దయాకర్
వరంగల్ – సహెూ. యం. అనీల్
స్టాఫ్: సహెూ. రాజేష్ దాసరి
స్టాఫ్ కో–ఆర్డినేటర్ సహెూ. ఎల్. శ్రీధర్
గ్రాడ్యుయేట్ హెల్పర్:సహెూ. కె. కిరణ్ కుమార్,

**భూపాలపల్లి:**ఎస్టి మరియు బిసి హాస్టల్స్‌లో ఇబియస్ కొనసాగునట్లు ప్రార్థించండి.

**పరకాల్:**బైబిల్ స్టడీస్‌కు స్టూడెంట్స్ అందుబాటు మరియు సాతాను శక్తులు లయమగునట్లు ప్రార్థించండి.

**ములుగు:**ఇబియస్ ప్రారంభించుటకు, స్టూడెంట్స్ అందుబాటు, గోవిందరావ్ పేట స్థానిక స్టూడెంట్స్ కొరకు ప్రార్థించండి.

**నరసంపేట:**బిసి హాస్టల్‌లో ఇబియస్ స్టార్ట్ అగుటకు స్టూడెంట్స్ అందుబాటు, బిసి హాస్టల్ మరియు ప్రైవేట్ హాస్టల్ విద్యార్థుల బైబిల్ స్టడీ, వెన్యు కొరకు ప్రార్థించండి.

**ఘనపూర్:**ఎస్టి హాస్టల్ విద్యార్థులు క్రమంగా బైబిల్ స్టడీస్ అటెండ్ అగునట్లు, రాజకుమార్ హాస్టల్ స్టూడెంట్స్ ఇబియస్ కొరకు ప్రార్థించండి.

**రాంపూర్:**బయోడిగ్రేడబుల్ ఇండస్ట్రీ విషయంలో బ్రదర్.అరుణ్ మరియు రాజులకు కావలసిన జ్ఞానం , వియంఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో ఇబియస్ కొనసాగునట్లు ప్రార్థించండి.

**వరంగల్:**సింగిల్ గ్రాడ్యుయేట్ బ్రదర్.సునీల్ వివాహం నిమిత్తం ప్రార్థించండి.

**నార్త్ తెలంగాణా**

రీజనల్ కో–ఆర్డినేటర్: సహెూ. కె. శ్రీనివాస్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: అదిలాబాద్ – సహెూ. లూథర్ కింగ్
కరీంనగర్ – సహెూ. డి. రాము
స్టాఫ్: కరీంనగర్ – సహెూ. ఎన్. మోహన్
స్టాఫ్‌కో–ఆర్డినేటర్ : – సహెూ. నెహెమ్యా

**నార్త్ తెలంగాణ**

**కరీంనగర్:**క్రమంగా మరియు అర్థవంతంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్, స్టూడెంట్స్ ఫాలోఅప్, గేట్ మరియు సర్వీసెస్ ఎగ్జామ్స్‌లో దేవుని సహాయాన్ని బట్టి స్తుతించండి. బ్రదర్.అరవింద స్వామి తండ్రి గారి హార్ట్ ప్రాబ్లం, సెమిస్టర్ రిజల్ట్స్, జె.యన్.టి.యు మంథనిలో గర్ల్స్ మినిస్ట్రీ, అవుట్ గోయింగ్ స్టూడెంట్స్ సెటిల్మెంట్, పయనీరింగ్ కాలేజీలు హార్టి కల్చర్, పాలిటెక్నిక్ కళాశాలల్లో కాంటాక్ట్స్ కొరకు, అందరి స్పిరిచ్యువల్ గ్రోత్, ఇంటర్ స్టూటెంట్స్ ఎగ్జామ్స్ నిమిత్తం ప్రార్థించండి.

**వెస్ట్ తెలంగాణా**

రీజనల్ కో–ఆర్డినేటర్: సహెూ. ఆర్. వినయ్ కుమార్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: నిజామాబాద్ – సహెూ. జి. మహారాజ్
మెదక్ – సహెూ. పి. నరేంద్ర
స్టాఫ్: కామారెడ్డి – సహెూ. కె. రవికుమార్
సంగారెడ్డి – సహెూ. సి. హెచ్. ప్రభాకర్
గ్రాడ్యుయేట్ హెల్పర్ సహెూ. డి. సుధాకర్

**సంగారెడ్డి:**బ్రదర్.దాస్ గృహ నిర్మాణం కంప్లీట్ అయినందుకు, సిస్టర్ మమత ఎంగేజ్మెంట్, శ్రీజ సిప్పోరా మొదటి సెమిస్టర్ బిఎడ్ కంప్లీట్ అగుటను బట్టి స్తుతించండి. బ్రదర్.ప్రభాకర్ మరియు సిస్టర్.సుష్మల ఆరోగ్యం వారి పిల్లల స్టడీస్, సిస్టర్. వర్ధిని మరియు బ్రదర్.రాజుల కుటుంబం వారి పిల్లల స్టడీస్, ఎస్సి మరియు బిసి హాస్టల్స్‌లో ఇబియస్, బిబియస్ క్రమంగా జరుగునట్లు, బ్రదర్ సునీల్ కుమార్ జాబ్ మార్పు, ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ మరియు గ్రాడ్యుయేట్ కుటుంబాల నిమిత్తం ప్రార్థించండి.

**కామారెడ్డి:**జరిగిన డిటి క్యాంప్, బ్రదర్.సుందరరావు గారి కంటికి విజయవంతంగా జరిగిన శస్త్ర చికిత్సను బట్టి స్తుతించండి.

ఇంటర్మీడియట్ పరీక్షలకు సిద్ధపడుచున్న స్టూడెంట్స్ కొరకు, వారి ఆరోగ్యం నిమిత్తం ప్రార్థించండి.

## సెంట్రల్ తెలంగాణా

రీజనల్ కో–ఆర్డినేటర్: సహో. బి. దేవరాజ్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: హైదరాబాద్ – సహో. వై సత్యవేలు
రంగారెడ్డి – సహో. సి. శ్రీకాంత్
స్టాఫ్: హైదరాబాద్ – సహో. కె. గాబ్రియేల్
రంగారెడ్డి – సహో. జి. సందీప్
స్టాఫ్ కో–ఆర్డినేటర్స్: వికారాబాద్ – సహో. సి హెచ్ నాగరాజు
రంగారెడ్డి – సహోదరి ఎలిజబెత్ సొలోమోన్
హైదరాబాద్ – సహో. రాజ్ కుమార్
గ్రాడ్యుయేట్ హెల్పర్స్: రంగారెడ్డి
సహో. బి. రామకృష్ణ, హైదరాబాద్
సహోదరి. ప్రవల్లిక

**సనత్ నగర్:**పరిచర్య అంతటిలో దేవుని నమ్మకత్వాన్ని బట్టి స్తుతించండి.

మినీ డిటి క్యాంప్, బ్రదర్. విశాల్ రాజ్ వివాహం, బ్రదర్స్. అశోక్, రాజు, విక్టర్, తేజల జాబ్స్ నిమిత్తం ప్రార్థించండి.

**వికారాబాద్:**దేవుడు వికారాబాద్ పరిచర్యలో చేస్తున్న సహాయం కొరకు, బ్రదర్. నందుకు సి–మ్యాట్‌లో మంచి పర్సెంటైల్ వచ్చినందుకు, ట్రైక్రాన్‌కు హాజరు అయిన 2 కుటుంబాలు, 3 సింగిల్ గ్రాడ్యుయేట్లు, 7గురు స్టూడెంట్స్‌ను బట్టి స్తుతించండి.

కొంపల్లి హాస్టల్‌లో నూతన బైబిల్ స్టడీ ప్రారంభించుటకు, బ్రదర్. నందు ఎటిఎంఎ ఎగ్జామ్, బ్రదర్. కరుణాకర్ నూతన గృహ నిర్మాణ పనుల్లో దేవుని సహాయం, స్టాఫ్ బ్రదర్. నాగరాజు ఆరోగ్యం, విద్యార్థుల చదువుల్లో దేవుని సహాయం, గ్రాడ్యుయేట్స్ ఉద్యోగాలలో దేవుని సహాయం కొరకు ప్రార్థించండి.

**సన్‌సిటీ:**క్రమంగా మరియు అర్థవంతంగా జరుగుచున్న ఇ. జి. యఫ్, కాళీ మందిర్ బాయ్స్ హాస్టల్‌లో నూతనంగా స్టార్ట్ చేసిన ఇబియస్, గర్ల్స్ మినిస్ట్రీ నిమిత్తం రెగ్యులర్‌గా జరుగుచున్న ప్రేయర్ వాక్స్, ట్రైకాన్ నందు ప్రభావితులైన స్టూడెంట్స్ మరియు గ్రాడ్యుయేట్స్‌ను బట్టి స్తుతించండి.

ఇ. యు మరియు ఇ. జి. యఫ్ సభ్యులలో ఐక్యత మరియు ప్రేమ ల కొరకు, ఇయర్ ప్లాన్ 2020, వాలిడిక్టరీ, అవివాహిత గ్రాడ్యుయేట్ల కొరకు, యంగ్ గ్రాడ్యుయేట్ల సెటిల్మెంట్ మరియు ఉన్నత చదువుల కొరకు ప్రార్థించండి

**ఇబ్రహీంపట్నం:**సిద్ధార్థ కాలేజీలో క్రమంగా జరుగుచున్న బిబియస్, గురునానక్ యూనివర్శిటీలో క్రమంగా జరుగుచున్న ఇబియస్‌లను బట్టి స్తుతించండి.

ఇబ్రహీంపట్నంలో జరుగుచున్న పరిచర్య, బ్రదర్. రాము కుటుంబం కొరకు, సిద్ధార్థ కాలేజీ, గురునానక్ కాలేజీ విద్యార్థుల స్పిరిచ్యువల్ గ్రోత్ మరియు స్టడీస్ నిమిత్తం ప్రార్థించండి.

**కూకట్‌పల్లి:**అర్థవంతంగా జరుగుచున్న 3 బిబియస్, 2 ఇబియస్, 5 శ్రీ చైతన్య ఇబియస్ సెల్స్ మరియు 2 ఇజియఫ్ సెల్స్, క్రమంగా జరుగుచున్న ప్రేయర్ వాక్స్‌ను బట్టి స్తుతించండి.

ఫిబ్రవరి 20–23 వరకు జరుగు డిటి క్యాంప్, జె. యన్. టి, యు మరియు జిడిసి బైబిల్ స్టడీస్. సీనియర్ స్టూడెంట్స్ సెటిల్మెంట్ కొరకు, గ్రాడ్యుయేట్స్ సీరియస్‌గా మెంటరింగ్ చేయునట్లు, చికెన్ పాక్స్‌తో బాధపడుచున్న బ్రదర్. వివేక్ స్వస్థత కొరకు, తండ్రిని కోల్పోయిన సిస్టర్. లావణ్య కుటుంబం ఆదరణ, ఇయర్ ప్లాన్ 2020, స్టూడెంట్స్ మరియు గ్రాడ్యుయేట్స్ మధ్య ఐక్యత కొరకు ప్రార్థించండి.

**రామాంతపూర్:**నూతనముగా చేర్చబడిన సిస్టర్. కారోలిన్ శామ్ కుటుంబం, సిస్టర్. జయ ఆరోగ్యంను బట్టి స్తుతించండి.

సూడెంట్స్ జ్ఞానదీప్ మరియు రాజుల ఆరోగ్యం, పాలిటెక్నిక్ స్టూడెంట్స్ ఎగ్జామ్స్ మరియు రిజల్ట్స్ బాయ్స్ బిబియస్ క్రమంగా మరియు అర్థవంతంగా జరుగునట్లు, బ్రదర్. చైతన్య పూర్తి స్వస్థత, బ్రదర్స్. జేడాన్ మరియు జాషువాల ఎగ్జామ్స్, బ్రదర్. జయకుమార్‌కు మంచి జాబ్ కొరకు ప్రార్థించండి.

**బి. హెచ్. ఇ. యల్:**క్రమంగా జరుగుచున్న ఇబియస్ మరియు బిబియస్, బ్రదర్. బెన్ని మరియు నిస్సిలకు దేవుడు అనుగ్రహించిన బాబు, ట్రైకాన్‌కు హాజరు అయిన సభ్యులను బట్టి స్తుతించండి.

ఎంపిసి సెల్స్ క్రమంగా జరుగునట్లు, క్రిస్మస్ ప్రోగ్రాం ద్వారా వచ్చిన కాంటాక్ట్స్‌ను సరిగా ఫాలో అప్ చేయునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్ల సెటిల్మెంట్ మరియు వివాహాల కొరకు, సిస్టర్. విజయ మరియు సిస్టర్. అనితల సుఖప్రసవం నిమిత్తం ప్రార్థించండి.

**సైనిక్‌పురి:**ట్రైకాన్‌కు హాజరు అయిన గ్రాడ్యుయేట్స్, నాగారం బ్రదర్. కిరణ్ గృహంలో ప్రారంభమైన ఇబియస్, చాల దినాల తరువాత నర్సింగ్ విద్యార్థులతో కలిసి బిసి హాస్టల్ విద్యార్థులకు ప్రారంభమైన ఇబియస్‌ను బట్టి స్తుతించండి.

నాగారం ఇబియస్ స్టూడెంట్స్, బిసి హాస్టల్ ఇబియస్ స్టూడెంట్స్, జోన్‌లో అందరి అర్థవంతమైన వ్యక్తిగత ప్రార్థన జీవితం, బ్రదర్. సతీష్ హెల్త్, సిస్టర్. దెబోరా కుటుంబం మరియు ఆరోగ్యం, సిస్టర్. విశ్వజ కుటుంబ రక్షణ, నర్సింగ్ స్టూడెంట్స్ ఎగ్జామ్స్, రిజల్ట్స్ కొరకు ప్రార్థించండి.

**కోఠి:** క్రమంగా మరియు అర్థవంతంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్, బి.యస్.యన్.యల్ నుండి బ్రదర్.శ్యాం ప్రసాద్ రిటైర్మెంట్, కోఠీ ఉమెన్స్ హాస్టల్‌లో బైబిల్ స్టడీ తిరిగి ప్రారంభమగుటను బట్టి, బాయ్స్ బైబిల్ స్టడీ కొరకై స్తుతించండి.
నూతన ఇజియఫ్ కమిటీ, సభ్యులందరిలో ఐక్యత, కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కొరకై సిద్ధపడుచున్న సింగిల్ గ్రాడ్యుయేట్స్ , అప్ కమింగ్ ప్రోగ్రామ్స్, సిస్టర్.మెలిసా ఆరోగ్యం నిమిత్తం ప్రార్థించండి.

**ఘటకేసర్:** సిస్టర్.సుభాషిణి మరియు స్టీఫెన్ లకు దేవుడు అనుగ్రహించిన పాప కొరకు, 2 రోజుల ఇసి ప్లానింగ్ కొరకై స్తుతించండి.
స్టూడెంట్స్ ఆత్మీయ ఎదుగుదల మరియు స్టడీస్, దేవునికి మహిమకరంగా అన్ని బైబిల్ స్టడీస్ జరుగునట్లు, గ్రాడ్యుయేట్స్ హెల్త్ మరియు మినిస్ట్రీ, అప్ కమింగ్ ప్రోగ్రామ్స్ నిమిత్తం, సిస్టర్.స్వామి లత కుటుంబంలో దేవుని నమ్మకత్వాన్ని బట్టి స్తుతిస్తూ దేవుడిచ్చు గర్భఫలముకై ప్రార్థించండి.

**ఓయు:** క్రమంగా మరియు అర్థవంతంగా జరుగుచున్న గర్ల్స్ బైబిల్ స్టడీస్, నూతనంగా ప్రారంభమైయిన బాయ్స్ ఇబియస్ మరియు బిబియస్, ప్రేయర్ వాక్స్‌ను బట్టి స్తుతించండి.
కమిటీ మెంబర్స్ సక్ససర్స్‌ను ప్రిపేర్ చేయునట్లు, స్టూడెంట్స్ క్వయిట్ టైం కలిగి సహవాసంలో ఎదుగునట్లు, డిటి క్యాంప్‌కు స్టూడెంట్స్ హాజరు అగునట్లు, అప్ కమింగ్ ప్రోగ్రామ్స్, బ్రదర్.శామ్యూల్ సందీప్ ఇంటర్ ఎగ్జామ్స్, కాంపిటిటివ్ ఎగ్జామ్స్‌కు సిద్ధపడుచున్న వారి కొరకు ప్రార్థించండి.

**ఎల్బి నగర్:** జరిగిన టెస్టిమోని రిట్రీట్, పరిచర్యలో అన్ని విధాలా పహాయం చేసున్న దేవుని స్తుతించండి.
క్రమంగా మరియు అర్థవంతంగా బైబిల్ స్టడీస్ జరుగునట్లు, సిర్పిచ్యువల్ గ్రోత్, ఇ.యు మరియు ఇ.జి.యఫ్ కమిటీల కొరకు, అప్ కమింగ్ ప్రోగ్రామ్స్ మరియు డిటి క్యాంప్ నిమిత్తం ప్రార్థించండి.

**సికింద్రాబాద్:** జరిగిన గర్ల్స్ ఇసి క్యాంప్‌లో అంగీకరించిన ఐదుగురు విద్యార్థులు, క్రమంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్, ప్రేయర్ సెల్స్, బ్రదర్.క్లైమెంట్ ఆరోగ్యం Gioe& Gipt ఎగ్జాం రిజల్ట్స్ బట్టి సుత్తించండి.
సిస్టర్.అర్చన జాబ్, బ్రదర్.విష్ణు యుపిఎస్సి ప్రిపరేషన్ మరియు దాంపత్య జీవితం కొరకు, సిస్టర్.సునీల ఆరోగ్యం, బ్రదర్.సుగుణాకర్ తల్లి దేవమ్మ గారి ఆరోగ్యం, రెగ్యులర్ ప్రేయర్ వాక్స్, రానున్న విద్యా సంవత్సరంలో కమిటీ కొరకు, ఫైనల్ ఇయర్ స్టూడెంట్స్ ఎగ్జామ్స్ మరియు కెరీర్, సిస్టర్.జూబ్లీ తల్లి గారి ఆరోగ్యం, సిస్టర్.వినోలియా ఆరోగ్యం, బ్రదర్.శ్రీనివాస్ కుటుంబం దేవునితో ఇంకనూ ఎదుగునట్లు, అందరూ పరిచర్యలో దర్శనం కలిగి పని చేయునట్లు ప్రార్థించండి

**ఉప్పల్:** బ్రదర్.ఇనోక్ స్టడీస్ ఆత్మీయ ఎదుగుదల, సిస్టర్.యామిని గారి సర్జరీ, సిస్టర్ మనీషా ఆరోగ్యం, స్టడీస్, స్పిరిచ్యువల్ గ్రోత్ మరియు తల్లిదండ్రులు, సిస్టర్.శిరీష స్టడీస్, ఆత్మీయ ఎదుగుదల, తల్లిదండ్రులు, ప్లేస్మెంట్, సిస్టర్.ప్రీతి తల్లి గారి కొరకు, జాబ్, రక్షణ మరియు సోదరి ఎగ్జామ్స్, స్టూడెంట్ రాజు యొక్క సోదరుని ఎస్ఎస్సి ఎగ్జామ్స్, స్టూడెంట్ ప్రవీణ్ ఆత్మీయ ఎదుగుదల, ఎగ్జామ్స్ కొరకు ప్రార్థించండి.

**బోయినపల్లి:** బ్రదర్.దినకరన్ మరియు సిస్టర్.పార్వతి కి దేవుడిచ్చిన కుమారుని, బిట్స్ పిలానీలో రెగ్యులర్‌గా జరుగుచున్న బైబిల్ స్టడీ, కొంపల్లి ఇజియఫ్, బోయినపల్లి ఇజియఫ్‌లను బట్టి స్తుతించండి.
ఇజియఫ్ ప్రేయర్ సెక్రటరీ బ్రదర్.సరేష్ తల్లి గారు ప్రభువు వద్దకు పిలువబడ్డారు, వారి యొక్క కుటుంబ ఆదరణ కొరకు, బిట్స్ పిలానీలో జరుగుచున్న బైబిల్ స్టడీ, హాజరు అవుతున్న స్టూడెంట్స్, రానున్న అకడమిక్ ఇయర్ కమిటీ, బ్రదర్.యాకోబు యొక్క తండ్రి గారి ఆరోగ్యం, బిబియస్, ఇబియస్ అర్థవంతంగా జరుగులాగున, ఇ.యు మరియు ఇజియఫ్ కమిటీ, మెక్సికోలో ఉన్న బ్రదర్.రాజేష్ ప్రాజెక్ట్, వారి యొక్క కుటుంబం, స్టూడెంట్స్ ఎగ్జామ్స్, అవుట్ రీచ్ సెంటర్స్ కొరకు ప్రార్థించండి.

**వనస్థలిపురం:** దేవుడు ఇస్తున్న సహవాసం, నడిపింపు, జోన్‌లో పరిచర్యని బట్టి స్తుతించండి.
బ్రదర్.వినయ్ స్టడీస్, బ్రదర్.రామక్రిష్ణ కుటుంబం రక్షణ, బ్రదర్.ఫెన్ని స్టడీస్, బ్రదర్.నితీష్ ఆరోగ్యం, ఉద్యోగం, సిస్టర్.శృతి స్టడీస్, కుటుంబంలో ఆరోగ్యం, సిస్టర్.కేథరీన్ స్టడీస్ మరియు ఆరోగ్యం అందరి ఆత్మీయ ఎదుగుదల కొరకై ప్రార్థించండి.

**సౌత్ తెలంగాణా**
రీజనల్ కో–ఆర్డినేటర్: సహెూ. వెంకన్న
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: నల్గొండ – సహెూ. సి.హెచ్. రాబర్ట్
మహబూబ్‌నగర్ – సహెూ. వెంకస్వామి
స్టాఫ్: మహబూబ్‌నగర్ – సహెూ. ఓబులేసు
నల్గొండ – యన్. శ్రీనివాస్
గ్రాడ్యుయేట్ హెల్పర్.–సహెూ. జి. దేవేందర్, గద్వాల్

**మిర్యాలగూడ:** ఇయర్ ప్లాన్‌ను విజయవంతంగా అమలుపరచగలిగినందులకు, జరిగిన మిషన్ రిట్రీట్ కొరకై స్తుతించండి.
రానున్న విద్యా సంవత్సరములో పరిచర్య, బ్రదర్.జి.వి.రమణ జాబ్ ఇష్యు మరియు సెటిల్మెంట్, ఎగ్జామ్స్‌కు సిద్ధపడుచున్న స్టూడెంట్స్ నిమిత్తం ప్రార్థించండి.



– కథానిక

# నువ్వు అబలవి కావు

అదొక పెద్ద ఐ.టి సంస్థ. ఏ.సి వల్ల అన్ని రూమ్స్ చాలా చల్లగా ఉన్నాయి. బయట వర్షం కురుస్తుందన్నంతగా చల్లగా ఉంది. ఎవరి పనుల్లో వారు నిమగ్నమయ్యారు. కాని సుష్మ మాత్రం ఏదో ఆందోళనగా, అసహనంగా కాస్త భయపడుతన్నట్లు ఉంది. ఒళ్ళంతా ముచ్చెమటలు పడుతున్నాయి. ప్రతిరోజు ఆఫీసుకొచ్చాక, పని మొదలు పెట్టి పెట్టక ముందే అటెండర్ రావడం, మేనేజర్ పిలుస్తున్నాడనడం, అదోలా నవ్వుకుంటూ వెళ్ళడం మామూలు అయిపోయింది. మేనేజర్ చాంబర్‌కి వెళ్ళాక ఏదో ముఖ్యమైన వర్క్ గురించి మొదలు పెట్టినా, నీ నవ్వు అన్నీ మరిచిపోయేటట్టు చేస్తుంది! నీవు చాలా గుర్తొస్తావ్! అంటూ అతడు మాట్లాడే మాటలు సుష్మకు ఒళ్ళంతా తేళ్ళు, జెర్రులు పాకినంత జుగుప్స, అసహ్యం కల్గుతాయి. కేవలం ఈ కారణంగానే ఉద్యోగం వదిలేయాలనుకుంది చాలాసార్లు. కానీ ఉద్యోగం వెనుక అమ్మానాన్నల కష్టం, తన కష్టం గుర్తొచ్చి ఆ ఆలోచనను ప్రక్కకు పెట్టింది. తన అయిష్టతను, వ్యతిరేకతను తన మాటలు, ప్రవర్తన ద్వారా ఎంతగా తెలియ జేసినా అర్థం చేసుకోడేంటి ఈ మూర్ఖుడు అని తిట్టుకుంటుంది రోజు. ఆఫీసుకు రావాలంటే భయం పుడుతుంది. తన కొలిగ్స్‌తో ఈ విషయాన్ని షేర్ చేసుకొంది. వారు కూడా తాము పడుతున్న కష్టాలను చెప్పుకున్నారు. ఇలాంటి వాళ్ళు అన్నీ చోట్ల ఉంటారు. మనం జాగ్రత్తగా ఉంటూ మనలను ప్రొటెక్ట్ చేసుకోవాలి. ఎంతో కష్టపడి తెచ్చుకున్న ఉద్యోగాలు వదిలేస్తే ఎలా? నీకు మ్యారేజి అయిపోతే ఈ కష్టాలు రాకపోవచ్చు అని ధైర్యం చెప్పి, సలహాలు ఇచ్చారు వాళ్ళు. తనకిచ్చిన సపోర్ట్ తనకు ధైర్యాన్ని కల్గించినా పరిష్కారం మాత్రం కాదని అనిపించింది సుష్మకు.

కాని ఈరోజు ఎదురైన అనుభవం తనకు చాలా బాధ కల్గిస్తోంది. తన ప్రాజెక్టు సక్సెస్‌ఫుల్‌గా కంప్లీట్ అయినందుకు 'శభాష్' అంటూ భుజం పైన చెయ్యి వేయబోయిన మేనేజర్‌కు చెంపచెళ్ళు మనిపించి బయటికి వచ్చిందే గాని తాను చేసింది తప్పో, ఒప్పో తెలీదు గానీ చాలా భయపడుతుంది. ఆరోగ్యం బాగోలేదంటూ ఆఫీసుకు రెండు రోజులు సెలవు పెట్టి ఇంటికి వచ్చేసింది.

ఎప్పుడూ ఖాళీగా ఉండని సుష్మ ఎందుకు ఇలాగుందో తనకు ఏమి బాగోలేదో ... అని ఆమె తల్లి ఎంతో ప్రేమగా బుజ్జగించి అడగడంతో సుష్మ అన్నీ వివరంగా చెప్పింది తల్లికి. ఏమీ భయపడవద్దని సుష్మను ధైర్యపరచి సుష్మ తండ్రితో కలసి ఈ సమస్యకు పరిష్కారం వెదికింది. సుష్మతో చిన్నప్పటి నుండి కలసి చదువుకున్న వందన గుర్తొచ్చింది ఇద్దరికీ. వందన చిన్నప్పటి నుండి తమ కూతురిగానే మెలిగింది. ఎంతో మంచిది. మరెంతో ధైర్యవంతురాలు కూడా. పైగా పోలిస్ డిపార్ట్‌మెంట్‌లో పైస్థాయి ఉద్యోగిగా ఉంది. వందన అంటే సుష్మకు ఎంతో ప్రేమ, అభిమానం. ఇద్దరిది ఒకే ఊరూ, స్కూల్, కాలేజి, చర్చి అవ్వడం మూలానేమో ఇద్దరూ విడదీయరాని స్నేహితులయ్యారు. ఇద్దరూ ఒకే జోన్‌లో ఉన్న ఇ.యు స్టూడెంట్స్ అవ్వడం కూడా ఒక విశేషం. వందన ఇతరులకు సాయం చేయాలనే తాపత్రయం ఎక్కువ. సుష్మ తల్లి ఫోన్ చేయగానే తన తల్లే చేసినంత ఆనందంగా ఫోన్ రిసీవ్ చేసుకుంది. ఒకసారి ఇంటికి రావాలమ్మా నువ్వు అన్న సుష్మ తల్లి మాటకు తప్పకుండా ఆంటీ... సాయంత్రం వస్తాను అంటూ చెప్పి అన్న మాట ప్రకారం సాయత్రం సుష్మ ఇంటికి వచ్చింది వందన.

వందన కోసమే ఎదురుచూస్తున్నట్టు ఉన్న సుష్మ తల్లితో హాయ్ ఆంటీ... హౌ ఆర్ యూ? హౌ ఈస్ అంకుల్? వేర్ ఈస్ సుష్మ? అంటూ ప్రశ్నల వర్షం కురిపించి, ఆమె జవాబు ఇచ్చే లోపుగానే సుష్మ రూంలోకి వెళ్ళింది అచ్చం చిన్నప్పటి లాగానే. వందనను చూడగానే ఎంతో ధైర్యం వచ్చినట్లయింది సుష్మ తల్లికి. రూంలోకి వెళ్ళిన వందనకు సుష్మ అలా దిగులుగా కూర్చొని ఉండడం చూసి ఒక్క క్షణం బాధేసింది. ఏంట్రా సుష్మ అలా ఉన్నావ్? ఏమయ్యింది? ఒంట్లో బాగోలేదా? లేక నిన్నెవరైనా ఏమైనా అన్నారా? నువ్వు అలా ఉండకే... నేను చూళ్ళేను. నువ్వు నవ్వుతూ ఉంటే ఎంత బాగుంటావో తెలుసా? అన్నది.

నేను నవ్వితే బాగుంటానని చెప్పావు కదా! అదే నా కొంప ముంచుతుందే! నీ నవ్వు బాగుంటుంది, నువ్వు బాగుంటావ్, నువ్వు బాగా గుర్తొస్తావ్ అంటూ రోజూ నా ప్రాణం తీస్తున్నాడే మా మేనేజర్. మా మేనేజరే కాదు, ఇంటి ఓనర్, బయట తిరిగే కుర్రాళ్ళు, ఒకటి గాదే నా బాధకి కారణం. నాకు బ్రతకాలనిపించడము లేదే? స్త్రీకి సమాజంలో భద్రత లేదే? ఒక నిర్భయ... ఒక దిశ... రేపు ఒక సుష్మ... ఇలా బ్రతకడం నాకు ఇష్టం లేదే? ఇంత కంటే చావే బాగుంటుందేమో? అర్ధరాత్రి స్త్రీలు నిర్భయంగా నడిచినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం అన్నది ఆనాటి మాట. కానీ పట్టపగలు ఒంటరిగా నడవడానికి వీలులేని రోజులే ఇవి అంటూ వందనను పట్టుకొని భోరున ఏడ్చింది సుష్మ. సుష్మ అలా ఏడుస్తూ చెప్తూ ఉంటే ఈ మధ్య కాలంలో ప్రతి రోజు తన ముందు కొచ్చిన కేసులన్నీ గుర్తొచ్చాయి వందనకు. తను షీ టీమ్స్‌లో ఒక విభాగానికి లీడర్‌గా వ్యవహరిస్తున్నందున రోజుకి ఎన్నెన్నో తన ముందుకొచ్చే కేసులన్నీ డీల్ చేస్తూంటుంది. వందన తన చేతితో సుష్మ వీపుపైన ప్రేమగా భరోస ఇచ్చే విధంగా నిమరడంతో సుష్మ కాస్త తేలిక పడింది. సుష్మను కాట్ పైన కూర్చోమంటూ ఆమె కెదురుగా ఉన్న కుర్చీలో తనూ కూర్చొని చెప్పడం మొదలు పెట్టింది.

చూడు సుష్మ! నేను నీకిష్టమైన స్నేహితురాల్నే కాదు ఒక బాధ్యత గల పోలిస్‌ను కూడా! నేను చెప్పేది జాగ్రత్తగా విను. అన్నిటికి ఊరకే భయపడి పోకు! ప్రతిదానికి చావే పరిష్కారము కాదు. అలా అందరూ అనుకుంటే మన దేశంలో స్త్రీలే ఉండరు.

ఢిల్లీలో జరిగిన నిర్భయ సంఘటనతో దేశమంతా అట్టుడికింది. మహిళలు, పిల్లలపై లైంగిక నేరాలు అరికట్టాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం 'నిర్భయ' చట్టం తెచ్చింది. అయినా మహిళలు నిర్భయంగా సంచరించే పరిస్థితులు లేవు. గత ఏడాది హైదరాబాద్‌లో జరిగిన 'దిశ' సంఘటనతో దేశమంతా మరొక్కసారి ఉలిక్కిపడింది. ఇలాంటి వాటికి తెరదించాలని తొలుత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చొరవ తీసుకొని 'దిశ' చట్టం కట్టుదిట్టం చేసింది. తెలంగాణా రాష్ట్రంలోనైతే 'విమెన్ సేఫ్టీ వింగ్' ఆధ్వర్యంలో **'భరోసా'** సెంటర్లు ఏర్పాటయ్యాయి. ఆయా జోన్లకు సంబంధించిన సెంటర్లు ఏర్పాటు చేసారు.

భరోసా సంప్రదించు నెంబర్లు: 040-29882977, వాట్సాప్: 9490617124.

ఇంకా మహిళలపై అఘాయిత్యాలు అరికట్టడానికి తెలంగాణా రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లోనూ మొత్తం 300 షీ టీమ్స్ పని చేస్తున్నాయి. మహిళల భద్రత కొరకు కొన్ని వాట్సాప్ నెంబర్లు అందుబాటులో ఉంచారు. హైదరాబాద్: 9490616555, సైబరాబాద్: 9490617444, రాచకొండ: 9490617111. ఇంకా నిరంతరం పనిచేసే టోల్ ఫ్రీ నెంబర్లు 'డయల్ 100', 'చైల్డ్‌లైన్ 1098' బాలికల భద్రత కోసం 'బాలమిత్ర' హెల్ప్ లైన్ 9490617444.

మహిళలు మరింత భద్రత కోసం మొబైల్ యాప్స్ ఉన్నాయి. 'హాక్ ఐ' యాప్‌లో 'యస్ఓయస్' విభాగం ఉంటుంది. హెల్ప్, డేంజర్ వంటి అంశాలను పొందుపర్చడంతో పాటు కుటుంబ సభ్యులకు, సన్నిహితులకు చెందిన 5 ఫోన్ నంబర్లు ఫీడ్ చేయాలి. అత్యవసర సయయంలో 'యస్ఓయస్' నొక్కితే చాలు.

కంట్రోల్ రూం, జోనల్ డిసిపి, సమీపంలో ఉన్న పెట్రోలింగ్ వాహనాలకు సమాచారం 9 సెకన్లలోనే అంది బాధితులు ఉన్న ప్రాంతాలకు త్వరగా చేరుకుంటారు. ఆంధ్రప్రదేశ్‌లో అయితే 'బిసేఫ్' అనే యాప్ ఇలాగే పనిచేస్తుంది. సోషల్ మీడియా ద్వారా ఎదుర్కొంటున్న సమస్యలకు కూడా షీ టీమ్స్ వాట్సాప్ నెంబర్లలను సంప్రదించవచ్చు.

నీలాగే ఐటి కారిడార్‌లో పని చేస్తున్న మహిళలు సురక్షిత ప్రయాణం కోసం 'షీ షెటిల్ సేవలను' ప్రారంభించాం. ఈ-బస్సులు లేదా వాహనాలు జీపిఎస్ కు అనుసంధానం చేయడం వలన సమస్య ఎక్కడ ఏర్పడినా సైబరాబాదు కమాండ్ కంట్రోల్ నెంబర్ నుండి పోలీసులను అప్రమత్తం చేస్తారు.

ఇంకా మహిళలపై అఘాయిత్యాలను అరికట్టడానికి, ఇండియన్ పీనల్ కోడ్‌తో సహా చాలా చట్టాలు ఉన్నాయి. పిల్లలపై లైంగిక అఘాయిత్యాలను అరికట్టడానికి 'ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఎగెనెస్ట్ సెక్సువల్ అఫెన్సెస్, పోక్సో యాక్ట్, గృహహింస నిరోధక చట్టం ఉన్నాయి. ఇవన్నీ అమలులో ఉన్నా చాలా మందికి తమకున్న హక్కులపైన సరియైన అవగాహన లేదు. అందుకే రకరకాల హింసలను మౌనంగానే భరిస్తున్నారు. కేసులు పెడితే తమ పేర్లు బయటికి వచ్చి పరువుపోయి, జీవితాలు నాశనమవుతాయేమోనన్న భయం వల్ల కూడా చాలా మంది వీటికి బలవుతున్నారు. ఇలాంటివి చట్టం ముందుకు తేవడం వల్ల ఆడపిల్లల పేర్లుగాని, విషయాలు గాని బయటికిరావు. వారి కోసం ప్రత్యేకమైన కోర్టును సమావేశపరచి న్యాయం తీరుస్తారు. ఆడపిల్లల పేర్లు, చిరునామా వంటి వ్యక్తిగత విషయాలు రహస్యంగా ఉంచుతారు.

ప్రభుత్వం ఇన్ని చట్టాలు కల్పించినా రోజూ ఏదో ఒక చోట ఇవి తరచూ జరుగుతూ ఉన్నాయి. చట్టాలు కఠినతరంగా మారి ఉరి శిక్షలు వేస్తున్నా కొందరు మానవత్వం మరచి ప్రవర్తిస్తున్నారు

సుష్మా! మన మీద జరుగుతున్న, జరుగబోయే అవకాశం ఉన్న దాడుల గురించి తెలుసుకోవడం, అవగాహన పెంచుకోవడం కూడా మనం తీసుకోనే భద్రతా చర్యల్లో భాగమే. మహిళలు తమకు తామే చైతన్యవంతులు కావాలి. క్యాబ్ ఎక్కినప్పుడు చైల్డ్ లాక్ ఓపెన్ చేసుకోవాలి. డ్రైవర్ ఏదైనా అఘాయిత్యం తలపెడితే డోర్ ఓపెన్ చేసేకొనే అవకాశం ఉంటుంది. ఇంకా పెప్పర్ స్ప్రే హ్యాండ్ బ్యాగ్‌లో ఉంచుకోవాలి. కొత్తవారిచ్చే ఆహారపానీయాలు మొహమాటానికి కూడా తీసుకోకూడదు.

ఇవన్నీ ఒక ఎత్తయితే మన దేవుడు తన పోలికలో మానవుని సృజించాడు అన్న ప్రాథమిక సూత్రములో స్త్రీ పురుషులిద్దరికి ఒక ప్రధాన జీవిత ప్రణాళికను తెలియజేస్తుంది. స్త్రీ ని ఎక్కడా ఆయన తక్కువ చేయలేదు. ఒక ఎస్తేరు... దెబోరా... యాయేలు లాంటి వీర వనితలు మనకు మార్గదర్శకులు కారా? తన అందాన్ని పదిమందికి చూపలేక రాజమకుటాన్ని కూడా తృణీకరించిన వష్తిరాణి, నమ్మకత్వానికి రాహబు... దేవుని ప్రణాళిక కోసం నిందను కూడా ఆనందంగా భరించిన మరియ... వీరంతా వారి వారసత్వాన్ని మనకు పంచలేదా?

ఒక విశ్వాసిగా నువ్వు, నేను దేవుడిచ్చిన జ్ఞానంతో పరిస్థితులను ఎదుర్కోవాలి. దేవుని ఆలయమైన మన శరీరాలను పరిశుద్ధంగా కాపాడుకోవాలి. కావాల్సినంత ధైర్యం, ప్రోత్సాహం ఆయన నుండి పొందాలి. చేతనైనంత, చేయగలిగినంత సమాజాన్ని బాగుపర్చాలి. 'నీ చిత్తం పరలోకమందు నెరవేరునట్లు భూమి పైన నెరవేరును గాక' అని ప్రార్థించగానే సరిపోదు. భూమి మీద నెరవేరడానికి ఆయన సహాయంతో కృషి చేయాలి. కృంగిపోయి... మూలన కూర్చోకూడదు. భయపడి పరిస్థితుల నుండి పారిపోకూడదు అంటూ ఆవేశంగా, ఆవేదనతో మాట్లాడుతున్న వందనను సుష్మ కౌగలించుకొని థ్యాంక్స్! నీ మాటలతో వెయ్యి ఏనుగులంత బలం వచ్చినట్లయ్యింది.

కావాల్సినంత ధైర్యం నూరిపోశావు. నీ మేలు మర్చిపోలేను అంటూ వందనని ఆప్యాయంగా హత్తుకుంది. "నువ్వు అబలవు కావు సబలవు" అని ఎప్పుడూ మర్చిపోకు అంటూ వీపు పై నిమురుతూ ధైర్యాన్ని మళ్ళీ నింపింది సుష్మలో... **–సహోదరి. శ్యామాలా కృపారావు,** ఎ.జి.జోన్.

## – వార్తలు

**1.** నీతి ఆయోగ్ సిఫారసుల మేరకు ఫ్లోరైడ్ ప్రభావిత రాష్ట్రాలకు ఇచ్చిన నిధుల్లో రాష్ట్రానికి **94.58** కోట్లు ఇచ్చినట్లు కేంద్ర జలశక్తి శాఖ సహాయ మంత్రి రతన్‌లాల్ కటారియా తెలిపారు.

**2.** ఏపి లోని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్) లోని రెండో ప్రయోగ వేదిక నుండి గురువారం సాయంత్రం **5.43** గం॥కు జియో సింక్రోనస్ లాంచింగ్ వెహికల్ (జీ.ఎస్.ఎల్.వీ ఎఫ్ **10**) ఉపగ్రహ వాహక నౌకను ప్రయోగించేందుకు సన్నాహాలు తుది దశకు చేరుకున్నాయి.

**3.** శ్రీలంక అధ్యక్షుడు గొతబయ రాజపక్స ఆదేశ పార్లమెంటును రద్దు చేస్తున్నట్లు సోమవారం ప్రకటించారు. మరో ఆరు నెలలు మిగిలి ఉండగానే రద్దు చేయడం గమనార్హం.

**4.** కరోనా వైరస్ ప్రపంచ వ్యాప్తంగా విస్తరిస్తోంది. ఇప్పటికే **3000** మంది మృత్యు వాతపడ్డారు. చైనా తరువాత ఇరాన్‌లో ఈ వ్యాధి బారినపడిన వారి మరణాల సంఖ్య అధికంగా నమోదయ్యాయి. చైనాలో మృతుల సంఖ్య **2912**కు చేరుకోగా ఇరాన్‌లో **66** మంది మృత్యువాతపడ్డారు. మరో **80** వేలమంది ఈ వ్యాధికి చికిత్స పొందుతున్నారు.

**5.** మార్చి **8** అంతర్జాతీయ మహిళా దినోత్సవం. సైన్స్‌లో విశేష సేవలనందించాలని ఎందరో బాలికలకు ఆ రంగం వైపు అడుగుపెట్టేలా పోత్సహించిన **11** మంది మహిళా శాస్త్రవేత్తలను గౌరవించేందుకు వారి పేరున కేంద్ర ప్రభుత్వాల అధ్యయన పీఠాలను స్థాపించుటకు పూనుకుంది.

## ఫిబ్రవరి '20 పజిల్ – ఫిలేమోనుకు వ్రాసిన పత్రిక జవాబులు మరియు రెఫరెన్సులు

| అడ్డం: | నిలువు: |
|---|---|
| 3. ఎపఫ్రా (1:23) | 1. ప్రయోజనకరమైనవాడు (1:11) |
| 5. ఒనేసిము (1:10) | 2. విశ్వాసము (1:6) |
| 6. ఆనందము ఆదరణ (1:7) | 4. పరిచారము (1:13) |
| 7. అరిస్తార్కు (1:23) | 6. ఆర్ఖిప్పు (1:2) |
| 8. సువార్త (1:13) | 7. అప్ఫియ (1:2) |

**విజేతలు**

**1.** సహోదరి. మెర్సీ గోపాల్, గద్వాల్

**2.** సహోదరి. బ్యూలా హరిబాబు, వరంగల్



Special Article

- Gaddam Sudhir Kumar

# Each for Equal

**The race is on** and it will continue for the entire year and even beyond. The campaign is for gender equality. Gender equal boardroom, a gender equal government, gender equal media coverage, gender equal work place, gender equal sports coverage and so on. The theme chosen for 2020 international women's day is "Each for Equal" as an equal world is an enabled world.

**The struggle for gender** equality across the globe has emerged as few dominant men; cultures and societies in their pride and ignorance have oppressed a majority of women. Sadly, in both Jewish and Greco –Roman society women were counted for little. They were nobodies except goods. They could in some circumstances be offered for sale. They did not enjoy freedom and were treated with far less dignity and the witness of women is never considered as fitting in a court of Law. Greek women had virtually no political rights of any kind and were controlled by men at nearly every stage of their lives. The most important duties for a city dwelling woman were to bear children, preferably male and to run the household.

**The status of women** in India has been subject to many changes over a considerable period of time from utter deterioration to moderate decency and thanks to Christian missionaries and a few social workers. In spite of many tough Laws and prevention teams the crime against women in India is increasing at a alarming rate. According to National Crime Records Bureau (NCRB) of India, in 2019 a total of 3,79,830 crimes against women were reported which include rape, murder, suicide abetment, acid attacks, dowry deaths, domestic violence, abduction, trafficking, burning, outraging of modesty, crimes committed through social media and in the work place.

**The Majority of the** crimes are reported from states like Uttar Pradesh, Maharashtra, West Bengal, Madhya Pradesh and Rajasthan. On the positive side, states like Arunachal Pradesh, Himachal Pradesh, Goa, Manipur, Meghalaya, Mizoram, Nagaland, Sikkim and Tripura have together contributed less than 1% of the all India figure. Rape and cruel murder of Nirbhaya and Disha have raised a nationwide protest demanding justice, stringent Laws and special measure for women's safety. It has also sent strong signals that women are not a thing to be used and abused but they are to be protected, honoured, encouraged and respected as they are very much equal with the opposite sex.

**The serious question** that strikes us at this juncture is what does the Bible teaches on Gender equality? Is God of the Bible biased towards one sex? Did the church fathers and leaders play a secret role for any discrimination? Is the concept of 'each equal' Biblical and attainable? Are men and women equal and at the same time different? Are they equal and complementary? What should be my view as a Bible believing Christian? Will the struggle for Gender equality ever end?

***..it is not so from the beginnings'*** the statement of Jesus while talking to some pharisees about divorce, is the key to understand any issue, especially gender equality. When God created man in his image and likeness, He created them as male and female. Both of them equally share in God's image, both of them are equally blessed by the Lord, both of them are equally given dominance over earth and its creatures and both of them are equally given responsibilities as stewards of God's great creation, Genesis 1:27,28vv.

**But the primeval** sexual equality which the first

couple enjoyed was distorted by the fall and Eve was subjected to God's curse and her husband started ruling over her. Adam and Eve started experiencing a considerable measure of alienation from one another and the initial concept of equality has gone for ages. But when the time had fully come, Jesus Christ our Lord who is born of a woman had broken the existing traditions, unlawful conventions, binding cultures and oppressive anti gender male chauvinism of his days and liberated women.

**Jesus** established women as co-equals in his kingdom through his teachings, attitude, ministry, death and through His resurrection. He spoke to Samaritan woman in public and guided her to seek living waters ,he rescued woman who is caught in adultery from arrogant crowd by forgiving her sins and calling her as mother, he allowed the sinful women to anoint him and prepare him for his burial in the midst of protest by pharisee's, He accepted the hospitality of Martha and Mary and taught them kingdom values , women were at his side when he was hanging helplessly on the cross and He revealed himself to Mary on his resurrection day and made her an apostle to apostles. Time and again Jesus re-established the truth that women are equal with men and they have their role to play in his kingdom.

**Apostle Paul** has captured this concept in a wonderful way and while writing to Galatians he says 'there is neither Jew nor Greek, slave nor free, male nor female, for you are all one in Christ Jesus". We need to make two quick and important observations from the Word of God as recorded in Galatians 3:28v. On one hand, Jews, Greeks, slaves, masters, male and females are equally justified by faith and will stand equally before God as righteous and more importantly no one is either superior or inferior. Also, on the other hand Jews and Greeks though are made equal never lost their identity and cultural distinctiveness; slaves and free though equal never lost their social stigma and male and female though equal, men never lost their masculinity and women their feminine.

**Equal and different** are like two sides of a same coin. Creation story of male and female in Genesis first chapter is in relation to God as we can see in scriptures that God is expressed many a times figuratively as both man and woman in other words as father and mother. Creation story of Adam and Eve in Genesis second chapter is in relation to one another. They are complementary to each other. They are equal but they are different. Understanding and believing this dual truth of equality of sexes (Genesis 1) and complementary of sexes (Genesis 2) is the key to understand roles, relationships and responsibilities. Men and women should honour, respect, serve each other as they are equal and they should recognise and accept their God given physiological, psychological and emotional differences as they are different.

**The infallible Word** of God gives important commands to both wife and husband in order to protect and preserve their marriage. These commands are spelled out emphatically in Ephesians fifth chapter with a sound theological and practical explanation. Husband is the head of the wife as Christ is the head of the Church and that Husbands should love their wives as Christ loved the Church. Headship is not about bossism or exercising control but headship is about care and responsibility. Husbands should love their wives as Christ loved the Church and as also, they love their own bodies. Submitting to a lover or a loving husband in not a tyranny for wives but a joyful submission. To love or to submit, both husband and wife need to be filled with the Holy Spirit as the commands are addressed to believers only.

**Women like men** (as they are equally made in the image of God) are making their presence felt in every field may it be in politics, sports, bureaucracy, leadership, space research, business, entertainment and so on. But still a larger section of women in our nation are looking for a savior who can redeem them, interestingly Christ came 2000 years back. We hope and pray for a better society and a better nation as we live out our convictions that we are equal and yet different.

**Happy international women's day** to all dear esteemed women who are created equal with men and are uniquely designed with feminine grace.



# DOCTRINE OF JESUS CHRIST

– Doctrine

The million-dollar question **"What shall I do with Jesus, who is called Christ?"** that troubled Pilate is still troubling millions in every century. Jesus Christ stands above every other religious leader or gurus who call themselves as an avatar of God. They effaced themselves, pointing themselves away from truth, but Jesus advanced himself, by pointing himself to the world as an object of their love, faith and obedience and heightened himself by proclaiming that he Himself is truth. Jesus Christ's exclusive claims about himself like "I AM THE WAY, THE TRUTH AND THE LIFE" and many more such, have forced millions of people all over the world to do some thing with this Jesus, who is called Christ.

The ancient African proverb says "a beautiful child has many names". This sweet little proverb has many damaging applications in terms of understanding God like God has many names and forms and all religions lead to God. Interestingly and sadly we got over 100 crore gods or goddesses in our nation, no matter which name you call you reach God. In our times of religious tolerance, we need to have a comprehensive understanding of God at least in terms of **who he is and what he does.**

## WHO HE IS?

Unless God reveals himself, no one knows who God is. Interestingly God revealed himself generally to all through his **creation, common grace**, and through our **inner conscience.** God also revealed himself in a special way through **history**, through incarnate Word i.e. **Lord Jesus Christ** and through inspired Word i.e. **Holy Bible.**

We shall consider who Jesus is in terms of 3 special relationships that He claimed. First, to the Old Testament scriptures secondly to the one He called father, and finally to the rest of the humankind.

### i. To the Old Testament scriptures Jesus claimed to be its **FULFILLMENT**

a. **His first words:** The very first word that Jesus uttered as recorded in the gospel of Mark 1:15v was '*peplerotai*' meaning 'fulfilled'. He said the time has come (literally, has been fulfilled) he has inaugurated the kingdom of God by his coming.

b. **Prophecies of OT**: Luke 4:14-21 records Jesus reading the book of Isaiah chaper 61. After reading from it, and as the eyes of the congregation were fastened on him, Jesus said "this scripture is fulfilled (peplerotai) in your hearing. He was the fulfillment of the prophecies.

- Place of birth (Micah 5:2, Mathew 2:1-6); born to a virgin (Isaiah 7:14, Mathew 118-25); Preach good news (Isaiah 61:1-3. Luke 4: 16-21); die as a sacrifice for sins (Isaiah 53, John 1:29, closing chapters of all gospels); raised from dead (Psalm16:10, Mathew 28:1-10) and many more.

c. **Titles of OT:** 'Son of man' the title given in the prophet Daniel's vision was fulfilled in Jesus. The other Title "suffering servant" who was despised and rejected by men and bore the sin of many as prophesized by the prophet Isaiah in 53 was fulfilled in Jesus.

d. **Anticipation of prophets:** Jesus Christ strongest and clearest statement regarding fulfillment is recorded in the gospel of Mathew 13 :16-17vv & Luke 10 :23-24vv. His

own disciples are very much privileged that their eyes were actually seeing and their ears actually hearing what the OT prophets longed for. The prophets lived in the time of anticipation and the disciples lived in the time of fulfillment. OT scriptures pointed to him and all the varied streams of prophecies converged at him.

**ii.** To the one He called father, Jesus claimed to be his unique son, **INTIMACY**

Gospel writers clearly portrayed Jesus enjoying an intimate relationship with his father. We shall observe them in at least three areas.

**a. His very words:** In Mathew 11:27 we see Lord Jesus Christ speaking to his disciples "... no one knows the son except the father, and no one knows the father except the son..." Jesus Christ has deliberately given the definite article, calling God 'the father' and himself 'the son'. We call ourselves as sons and daughters of God but defiantly not as 'the son' or as 'the daughter'.

**b. His very conscience:** in Luke 2:49, we see that Lord Jesus Christ at his tender age of 12 is busy in his father work. When his disciples asked him to show father, he consciously said that "If you see me you see the father".

**c. His very agony:** In Luke 26: 42v, we see Lord Jesus Christ speaking to his father and enjoying his company in a intimate even on the cross. But when he bore the sins of the world, he lost that intimacy and cried out to his father saying "why have you forsaken me" and uttered his final words as "father in to your hands I commit my Spirit".

**iii.** To the rest of humankind Jesus claimed to be their savior and judge, **AUTHORITY**

**a.** Jesus claimed himself to be good shepherd and that he has come to save which was lost. BY this he meant that all others are lost and He has come to save them.

**b.** His unique birth, his sinless life, his exclusive claims, his love, his powerful words, his compassion for the lost, his sacrificial death on the cross and his undeniable resurrection from the dead has proved that he is the savior of the world and also the coming Judge.

Jesus saw that he is the fulfillment of the Old Testament prophesies, that he enjoyed intimacy with His father and that He is the Savior and judge of the world. **Fulfillment, intimacy and authority** are the three strands which prove that God revealed himself in Jesus Christ and Jesus Christ is the image of invisible God.

**Gaddam Sudhir Kumar**

## మహిమ ప్రవేశం

సహో. యెహెజ్కేలు కొలొకలూరు గారికి మార్చి 9, 2020 న తీవ్రమైన గుండెపోటు రావడంతో ఈ లోకం విడిచి మహిమలో ప్రవేశించారు. వీరు గతంలో యు.ఇ.యస్.ఐ–ఏపి మిషన్స్ కార్యదర్శిగా, సెంట్రల్ తెలంగాణ రీజనల్ కో–ఆర్డినేటర్‌గా మరియు యు.ఇ.యస్.ఐ–టి.యస్ స్టడీ సెంటర్ పయనీర్స్‌లో ఒకరిగా ఉన్నారు. వీరికి భార్య మేరి జాస్పర్ మరియు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. వీరి పెద్ద కుమార్తె ప్రిస్కి నమ్రత రాజమండ్రిలో బి.డి.యస్ నాల్గవ సం॥, రెండవ కుమార్తె అన్నా సాత్వీక ఫిలిప్పీన్స్‌లో యం.బి.బి.యస్ మరియు చిన్న కుమార్తె రూత్ జాన్యా బి.టెక్ మొదటి సం॥ చదువుచున్నారు. కుటుంబ ఆదరణ కొరకు మీ ప్రార్థనలలో వీరిని జ్ఞాపకము చేసికొనవలసినదిగా కోరుచున్నాము. –ఎడిటోరియల్ బోర్డు, యు.ఇ.యస్.ఐ–టి.యస్

# యెహెజ్కేలు అన్నకు నివాళి



జీవిత ఉద్దేశ్యపు మాటలను చేతపట్టి

ఏంతో మంది యువత భవితకి క్రీస్తు మార్గాన్ని
చూపావు

క్యాంపులకెళ్ళిన, ఫంక్షన్లకెళ్ళిన

చేతినిండా ట్రాక్స్ పట్టి

దగ్గరున్న వీధులు తిరిగి క్రీస్తు మాటలు ప్రజలలో
చల్లావు

విద్యార్థుల కంటి దిగులు చారల్ని పసిగట్టి

వాళ్ళకు క్రీస్తు ప్రేమను చూపి

దు:ఖపు లోయల్లో నుంచి పైకి లాగావు

ఏ పనిమీద ఎక్కడికెళ్ళినా

ఈ లోకంలో ఉండగా నువ్వు
చేయాల్సిన పనిని ఎన్నడు
మరవకుండ

మాకు మాదిరి మార్గాన్ని
పరిచి

మా జీవిత ప్రయాణంలో
మేము చేయాల్సిన ముఖ్యమైన పనేంటో

నీ జీవితంతో మళ్ళీ గుర్తుచేసి మహిమలోకి ప్రవేశించావు

– బ్రదర్.రాజు గురుకుంట్ల

---

# HEALTH TIPS

## SELF EXAMINATION OF THE BREAST FOR BREAST LUMPS (SEB)

**1) Why should women examine their breast to see if there are any lumps?**
All the lumps seen in the breast are not dangerous. But there are possibilities for the same to become cancer lumps. At present in India out of 15 women one gets breast cancer lump. If we find the lump earlier, the chances for the cure are more. If we neglect the lump, this will spread to other parts of the body. Then treatment is very difficult and may be failure also.

- It is good that each woman does self` examination of breast.
- If you notice any lump in the breast immediately inform the nurse or health worker or doctor.
- Do not feel shy to inform them.
- Nurses and Doctors do this examination for many woman.
- Do not fear to do breast Examination.

**2) When should we do SEB to see cancer Breast lump?**

- While taking bath or while lying down we can do SEB.
- If possible, do SEB every month.
- While you are lying down casually, you touch your breast with your fingers.
- While you touch your breast, do it up down, all side completely without leaving any portion.
- While touching with fingers gradually give some pressure also. Lastly do it with muscle also.
- Do the SEB in the same way on other side of the breast also.
- If you have big size mirror, stand before the mirror, lift your both hands and keep them behind your neck and watch your breast for any difference.
- Examine the nipple for any changes pulled inside, or any small size lump over the nipple.
- If you do not have big size mirror, do not worry, do the SEB mentioned first.

**If you had noticed any changes or doubt immediately tell either nurse or health worker or doctor. They will give you the needed advice.**




– సాక్ష్యం

నా పేరు వినోద. మాది నిజామాబాద్‌లోని పడికల్ గ్రామం. నామమాత్రపు క్రైస్తవ నేపథ్యం. నా చిన్నతనం నుండి అన్నింటా వెనుకబాటుతనంలో ఉండేదాన్ని, కానీ కోపం ఎక్కువ. చిన్నప్పుడు అమ్మ నాపై కోపపడిందని చనిపోవడానికి సిద్ధపడ్డాను కాని ఒక్క క్షణం ఆలోచించాను, చనిపోతే ఎక్కడికి వెళ్తానని? ఇదే ఆలోచనతో నా హైస్కూల్, ఇంటర్ చదువు పూర్తిచేసాను. నేను డిగ్రీ కోసం, నిజామాబాద్‌లోని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో చేరాను. అక్కడ హాస్టల్‌లో ఉన్నప్పుడు స్టాఫ్ మోహన్ అన్న ద్వారా ఇ.యు కి పరిచయం అయ్యాను. 2004లో ఇవాంజెలిస్టిక్ క్యాంప్ లో నేను రక్షించబడ్డాను. అక్కడే నేను ఆత్మీయంగా ఎదిగాను. నా ఆత్మీయ ఎదుగుదలకు అక్క వాళ్ళు నేర్పించిన క్వైట్ టైం, బైబిల్ స్టడీస్ హాస్టల్‌లో అక్కవాళ్ళతో సహవాసం, గ్రాడ్యుయేట్స్ యొక్క ప్రేమ ఎంతో ఉపకరించిన అంశాలు. ప్రతిరోజు దేవుడు క్వైట్ టైంలో మాట్లాడుతున్న విషయాలను మా స్నేహితులందరము కలిసి పంచుకొనేవాళ్ళము. ప్రతివారం క్రమం తప్పకుండా అర్థవంతమైన బైబిల్ స్టడీస్ కలిగి ఉండేవాళ్ళం.

డిగ్రీ మూడవ సంవత్సరములో ఉన్నప్పుడు దేవుని చిత్తం ఎలా తెలుసుకోవాలో నేర్చుకున్నాను. కమిటీ మెంబర్‌గా నన్ను ప్రతిపాదించినప్పుడు దేవుని చిత్తం తెలుసుకోమని అక్కవాళ్ళు నాతో చెప్పినప్పుడు మొదటిసారిగా ఆ విషయంలో దేవుడు నాతో మాట్లాడిన దానిని బట్టి కమిటీ మెంబర్‌గా కొనసాగాను.

పిజీ ఎంట్రెన్స్ కి సిద్ధపడుతున్న సందర్భములో అబ్రాహాము జీవితం ద్వారా నన్ను వేరే ప్రాంతానికి దేవుడు తీసుకు వెళ్తాడని క్వైటైమ్‌లో మాట్లాడాడు. కౌన్సిలింగ్‌కు వెళ్తున్నప్పుడు నా దగ్గర ఒక సర్టిఫికేట్ లేనందువలన చాలా భయంగా వెళ్ళాను, ఆ సమయంలో మా సీనియర్ అక్క ఎదురుపడి ఒక్క సర్టిఫికేట్ లేకపోయినా వెనక్కి పంపిస్తున్నారని చెప్పినప్పుడు నాలో భయం ఎక్కువయ్యింది. అయితే ఆ రోజు క్వైట్ టైమ్‌లో "కుమారీ, నీ విశ్వాసం నిన్ను స్వస్థపరచును, సమాధానం గలదానివై పొమ్ము" అను వాక్య భాగమును గుర్తుకు తెచ్చుకున్నప్పుడు నాలోని భయం తొలగిపోయింది. కౌన్సిలింగ్‌లో ఓయు లోని ఆర్ట్స్ కళాశాల నందు చరిత్ర విభాగంలో ప్రవేశం లభించింది. క్యాంపస్‌లో ఉన్నప్పుడు పరిచర్య చేయుటకు దేవుడు అవకాశాన్ని ఇచ్చారు. ఆ కొత్త వాతావరణంలో ఇమడడం కష్టమైనప్పటికి గ్రాడ్యుయేట్స్, నా 1:3 మైక్రో ప్రేయర్ సెల్ అక్క వాళ్ళ శ్రద్ధ వల్ల కొనసాగగలిగాను.

బి.సి(సి) సర్టిఫికేట్ గురించి క్యాంప్‌లో చెప్పినప్పుడు, మా తండ్రి గారు మండల కార్యాలయంలో పని చేస్తుడడంతో కష్టమనిపించినా దేవుడు మాట్లాడితే తీసుకుందామని ప్రార్థించా. "మనుష్యులు దీపము వెలిగించి కుంచము క్రింద పెట్టరు కాని ఇంటనుండు వారికందరికి వెలుగిచ్చుటకై దీపస్తంభము మీదనే పెట్టుదురు" అని క్వైట్ టైమ్‌లో దేవుడు మాట్లాడినప్పుడు తీసుకోవాలని నిర్ణయించాను కాని నా రిజర్వేషన్ పోతుందేమోనని నాలో తలంపు వచ్చింది. మరల దేవునిని అడిగినప్పుడు, "ఒకడు తన ప్రాణమును దక్కించుకొనువాడు దాని పోగొట్టుకొనును గాని నా నిమిత్తము తన ప్రాణము పోగొట్టుకొనువాడు దాని దక్కించుకొనును" అనే వాక్యం ద్వారా మాట్లాడినప్పుడు, దేవా నా రిజర్వేషన్ పోయినా పర్వాలేదు నీ చిత్తానికి నేను విధేయురాలినవుతానని నిర్ణయం తీసుకున్నా. ఆ తరువాత బి.సి(సి) సర్టిఫికేట్‌తోనే పిజీ పూర్తి చేసాను. అంత మాత్రమే కాకుండా ఆ సర్టిఫికేట్ ఉన్నందువల్లే కాంట్రాక్ట్ లెక్చరర్‌గా డిగ్రీ కళాశాలలో ఉన్న ఒకే ఒక్క పోస్ట్‌కి నేను నియమించబడ్డాను.

నా వివాహ విషయంలో దేవునిపై నేను పూర్తిగా ఆధారపడడానికి ఆయన కృపను చూపారు. ఇంట్లో సంబంధాలు చూడడం మొదలు పెట్టారు, ఒక వైపు ఆస్తి ఉన్న వాళ్ళ సంబంధం మరొకవైపు ఇ.యు నుండి వచ్చిన సంబంధం. నా ఆలోచన ఆస్తి వైపు మళ్ళింది. దేవుడు 1 తిమోతి 6:10 ద్వారా నాతో మాట్లాడినప్పుడు నా ఆలోచనను మార్చుకొని ఇ.యు అక్క వాళ్ళు చెప్పిన సంబంధం గురించి ప్రార్థించాను. హెబ్రీ 6:13–20 ద్వారా మరియు అనేక వాక్యభాగాల ద్వారా దేవుడు నాతో మాట్లాడినను భయంతో ఒప్పుకోలేదు. దేవా! నాకు భయంగా ఉంది నాతో స్పష్టముగా మాట్లాడండి అని అడిగినప్పుడు ఆ వాక్యభాగంలో 18వ వచనం ద్వారా 'అబద్ధమాడజాలని' అనేది నన్ను ఒప్పించింది. దేవుడు నిశ్చయంగా మాట్లాడినట్లు ధృడపరచుకున్నాను. అంతేకాకుండా జీవిత భాగస్వామిని చూడకముందే దేవుని చిత్తము బయలుపరచబడాలి ఆ తరువాతే చూస్తానని అనుకున్నప్పుడు దేవుడు సహాయం చేసారు. నా భర్త పేరు నాగిరెడ్డి, కుటుంబంగా ఎన్నో ప్రాంతాలకు తన ఉద్యోగ రీత్యా వెళ్ళాము. చాలా ప్రాంతాలలో పరిచర్యలేదు, ఒంటరి వాళ్ళమేనని బాధపడక వెళ్ళిన ప్రతి చోట సింగిల్ ఫ్యామిలిగానే కొంతవరకు పరిచర్యలో వాడబడ్డాము. ఈ అవకాశం ఇచ్చిన దేవునికే మహిమ. అలాగే నన్ను దేవునిలో బలపరచిన ఇ.జి.యఫ్ గ్రాడ్యుయేట్లకు, అక్కవాళ్ళకు మరియు కుటుంబ సభ్యులందరికి కృతజ్ఞతలు.

– సహోదరి.వినోద నాగిరెడ్డి, సంగారెడ్డి



– అజ్ఞాత ప్రాతలు

# అబీగయీలు

(ఉమన్ ఆఫ్ వర్త్)

అందమైన రూపం, మంచి బుద్ధి, సంపన్నమైన కుటుంబం ఎంతో ఆశతో వివాహ జీవితంలో అడుగుపెట్టిన తనకు అర్థం అయింది, తన భర్త దగ్గర తనకు తగినంత గౌరవం గాని విలువ గాని లేదని ఎందుకంటే తను మొరటువాడు, మూర్ఖుడు. అయినా భర్త ప్రేమ కొరకు అలగలేదు, అధికారం కోసం అరవలేదు. భర్తను బట్టి తన భక్తి జీవితం మారలేదు. దేవుని పై ఆధారపడింది. తన బాధ్యతను విస్మరించలేదు, భర్తకు మేలు చేయడం మానలేదు. భర్త తన మూర్ఖతను బట్టి తెచ్చుకున్న ప్రాణాపాయం నుండి తప్పించడానికి ఎంతో జ్ఞానంతో ధైర్యంగా వెంటనే ప్రతిస్పదించింది. 400 మంది యుద్ధ వీరులను ఎదుర్కొని ఎంతో జ్ఞానంతో, సమయోచితంగా మాట్లాడి గొప్ప కీడు నుండి తన భర్తను, యింటివారిని రక్షించుకున్నది. ఎవరు ఆ వీర వనిత? రండి, కలిసి ఆలోచిద్దాం.

**వృత్తాంతం: 1 సమూయేలు 25:1-33**

అరణ్యంలో నాబాలను మనుష్యునికి 3000 గొఱ్ఱెలను, 1000 మేకలను దావీదు మరియు అతని సైనికులు రేయింబవళ్ళు కాపలా కాసారు. గొఱ్ఱెల బొచ్చు కత్తెర వేయించు సమయంలో జరుగుచున్న గొప్ప విందును దావీదును అతని సైనికులు తాము చేసిన ఉపకారానికి ప్రతిఫలం ఆశించి నాబాలు దగ్గరకు దూతను పంపగా అవమానించి మేలునకు ప్రతిగా దూషించి మూర్ఖంగా మాట్లాడతాడు నాబాలు. నాబాలు యొక్క మాటలను విన్న దావీదు కోపంతో 400 మందితో బయలుదేరుతాడు.

**1.సామర్థ్యం గల అబీగయీలు:** తన యింటి వారి మీదకు, భర్త మీదకు వస్తున్న కీడును గురించి వినిన వెంటనే ప్రతిస్పందించినది. ఆ గొప్ప అపాయం నుండి తన భర్తను, ఇంటి వారిని రక్షించుకొనుటకు తాను చేయవలసిన దానిని చక్కగా అంచనావేసింది. 600 మంది యోధులకు సరిపడా ఆహారం (రెండు వందల రొట్టెలు, రెండు ద్రాక్షరసపు తిత్తులు, వండిన ఐదు గొఱ్ఱెల మాంసం, ఐదు మానికల వేయించిన ధాన్యము, నూరు ద్రాక్ష గెలలు, రెండు వందల అంజూరపు అడలు) ను వెంటనే సిద్ధం చేసింది. సమాధానపరచడానికి తను చేయవలసిన దానిని వెంటనే గ్రహించింది. నా, నీ యింటిని గురించి మనకు అర్థం అయిందా? దేవుడు మనల్ని ప్రేమించి ఇచ్చిన కుటుంబం గురించి ఎలా ఆలోచిస్తున్నాము? ఎంతవరకు దాన్ని కాపాడుకొనుటకు ప్రార్థనలో చుట్టూ కంచె వేస్తున్నాము? ప్రార్థనలో పోరాడుతున్నామా?

**2.చురుకైనది, కష్టపడే స్వభావం:**'తర్వపడి', 'తర్వగా' అనే మాటలను చూసినప్పుడు పనిచేయడానికి ఏమాత్రం ఆలస్యం చేయలేదు అని అర్థమవుతుంది. 600 మంది యోధులకు ఆహారం సిద్ధం చేయడం బహు కష్టమైన పని. అంత మాత్రమే కాకుండా పనివారితో పాటు తను కూడ గార్దభము మీద ఎక్కి పర్వతపు లోయలోనికి సాహసోపేతమైన ప్రయాణం చేయడానికి ఇష్టపడింది. ఒక స్త్రీ 400 మంది యుద్ధ వీరులను ఎదుర్కోవడం నిజంగా సాహసం కాదా!

ఇంటిని చక్కగా ఉంచుకోవడానికి, ఇంటి వాతావరణాన్ని ఆహ్లాదంగా ఉంచేందుకు మనం చురుకుగా మరియు కష్టపడి పని చేయడం నేర్చుకోవాలి. హెబ్రీ స్త్రీలు చురుకైన వారు అని నిర్గమకాండంలో వ్రాయబడింది.'చురుకుగా ఉండడం గొప్ప భాగ్యం - సామె 12:22). ఇంటిలోనైనను, పరిచర్యలోనైనను ప్రభువు ఇచ్చిన బాధ్యతలలో కష్టపడడానికి ఇష్టపడదాం.

**3.మర్యాద పూర్వకమైన స్త్రీ:**ఎంతో కోపంతో తన ఇంటి వారిని నాశనం చేయడానికి వస్తున్న దావీదును చూడగానే గార్దభము మీద నుండి దిగి సాష్టాంగ నమస్కారం చేసి 'నా యేలినవాడా, నీ దాసురాలను అంటూ ఎంతో మర్యాదపూర్వకంగా సంభాషణను కొనసాగిస్తూ తన విన్నపమును తెలియజేస్తుంది. ఎస్తేరులో కూడా ఈ లక్షణం చూడగలము. "మృదువైన మాట క్రోధమును చల్లార్చును. నొప్పించు మాట కోపమును రేపును" సామె 15:1. మనం చాలా సార్లు భావాన్ని వ్యక్తీకరించడంలో భాషను సరిగా ఉపయోగించం మరియు మర్చిపోతుంటాం. ఇష్టానికి మాట్లాడి కష్టాన్ని కొని తెచ్చుకుంటాం. 'తన నోరు కాచుకొనువాడు తన్ను కాపాడుకొనును ఊరకొనక మాటలాడువాడు తనకు నాశనము తెచ్చుకొనును' (సామె 13:3). దావీదును ఎదుర్కొని వచ్చిన తరువాత వెంటనే నాబాలుకు ఏమి చెప్పలేదు. అబీగయీలుకు ఎక్కడ, ఎలా, ఎంతవరకు, ఎందుకు మాట్లాడాలో తెలుసు. కృపాసహితంగా ఎదుటి వాని మేలు కొరకే మాటలను వాడుదాం. కీడుల నుండి మనలను, కుటుంబాలను మరియు పరిచర్యను కాపాడుకుందాం. 'వ్యర్థమైనవి పలుకకుండా నీ పెదవులను కాచుకొనుము'.

**4.నిబద్ధత గల స్త్రీ:**అబీగయీలు తను ఏ పని కొరకు అయితే బయలుదేరిందో దాని నుండి వైదొలగలేదు. తను ప్రయాణించే మార్గం పర్వతములు, లోయలతో కూడిన ఎత్తు మరియు పల్లముల ప్రదేశం. అలాంటి మార్గంలో ప్రయాణించడం కష్టమైనా తన గమ్యం, లక్ష్యం మారలేదు మధ్యలో ఆగిపోలేదు. పరలోకం మన గమ్యం. పరిశుద్ధంగా జీవిస్తూ ప్రభువుతో కలిసి పనిచేయడం మన లక్ష్యం. కాని ఎందుకో పరిస్థితులను బట్టి కష్టం, దు:ఖం రాగానే మన లక్ష్యం మారిపోతుంది. చాలా సార్లు పరిశుద్ధ జీవితం విషయంలో రాజీ పడిపోతుంటాము, ప్రభువిచ్చిన పరిచర్య పట్ల ప్రేమలేక పోవడం కనబడుతుంది. మన పిలుపు అమూల్యమైనది, ఇవ్వబడిన పరిచర్య ఘనమైనది. పట్టుదలతో

ప్రయాసపడితే ప్రశంసేగా. 'విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడునైన యేసువైపు చూచుచు, మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము' హెబ్రీ 12:2.

**4.విశ్వాసము గల స్త్రీ:**తను నివసించే ఇంటిలో భర్త యూదా గోత్రములోని కాలేబు వంశానికి చెందినవాడు. అయినా దేవుని భయం లేనివాడు నాబాలు. అలాంటి పరిస్థితి తన చుట్టూ ఉన్న, దేవుని మీద విశ్వాసం మరియు భక్తి గల స్త్రీ అబీగయీలు. దేవుడు దావీదును తప్పక ఇశ్రాయేలీయులందరి మీద రాజుగా చేస్తాడని నమ్మింది. దేవుని పద్ధతులు మరియు మనస్సు అబీగయీలుకు అర్థం అయ్యాయి. ఒక వంశమును నాశనం చేసే అపకీర్తి నుండి దావీదును తప్పించింది. వ్యక్తుల జీవితాలలో దేవుడు ఎంతగా కలుగజేసుకుంటాడు. తన మీద సంపూర్ణముగా ఆధారపడినప్పుడు ఆయన సమస్తాన్ని తన చేతుల్లోనికి తీసుకొని తన బిడ్డల జీవితంలో ఎలా పని చేస్తాడో వివరిస్తుంది. దేవుని చిత్తం చేయడానికి దావీదును ప్రోత్సహిస్తుంది.

**ముగింపు:**

1.అబీగయీలు భక్తి జీవితం తనకు మరియు తన ఇంటి వారందరికి మేలును తీసుకువచ్చింది.

2.ప్రేమించే భర్త లేకున్నా భర్తకు లోబడడాన్ని భారంగా అనుకోకుండా ప్రభువును బట్టి తన బాధ్యతను బాగుగా నెరవేర్చింది.

3.తన ఇంటివారందరికి రాబోయే అపాయాన్ని ముందుగానే గుర్తించి దేవుని జ్ఞానంతో తన భర్తను, యింటివారందరిని రక్షించుకున్నది.

4.సౌమ్యంగా, దయతో, జ్ఞానం కలిగి మాట్లాడడం అబీగయీలుకు తెలుసు.

5.తన జీవితంలోని సమస్యలు, సంతోషం, విచారం, నష్టాలను బట్టి కాక తన భక్తి జీవితం నిలకడగా, విశ్వాసం స్థిరంగా ఉండడాన్ని చూడగలము.

6.చక్కని ఆలోచనాపరురాలు, సలహాదారు, సామర్థ్యం గల స్త్రీ.

7.అధికారాన్ని, ఆధిపత్యాన్ని కోరుకోలేదు గాని దేవుడు తనను ఉంచిన స్థలంలో సంతోషంగా దేవుని స్తుతించింది

8.తనకు ఇవ్వబడిన బాధ్యత కొరకు కష్టపడడానికి, దేవుని బట్టి సుఖాన్ని పక్కన పెట్టడానికి ఇష్టపడింది.


**ఆలోచిద్దాం!**

ప్రార్థించే భార్య భర్తకు బలం. కన్నీటితో పిల్లల కొరకు విజ్ఞాపన చేసే తల్లిని కలిగి ఉండడం పిల్లల భాగ్యం. మన ఇంటి మీదకు రాబోతున్న కీడును గురించి జాగ్రతగా ఉన్నామా? మన ఇంటి చుట్టు ప్రతిరోజు ప్రార్థించి కంచె వేస్తున్నామా? ఈ రోజు మనం మనకు ఇవ్వబడిన పరిచర్యను ప్రేమించి పని చేయకపోతే రేపటి తరాన్ని ప్రభువులో చూడలేము. కీడు జరుగకుండ జాగ్రత్త పడదాం. ప్రభువు వైపు చూద్దాం! మనలను, మన కుటుంబాలను, అప్పగించబడిన పరచర్యను ప్రభువుతో కలిసి నిలబెట్టుదాం. కలసి పనిచేద్దాం నిలచివుండేలా.

– సహోదరి. సుష్మ ప్రభాకర్, స్టాఫ్, సంగారెడ్డి.

PUZZLE

## మార్చి '20 పజిల్ –యాకోబు (1-2 అధ్యాయాలు)



**అడ్డం:**

1.ధనవంతుడి గురించి వివరించబడిన రూపకాలంకారం ఏది?

2."దేవునికి స్నేహితుడు" అనే పేరు కలిగిన వ్యక్తి ఎవరు?

5.క్రీస్తును గూర్చి ఏ విషయంలో నిక్కచ్చిగా ఉండాలి?

6.విశ్వాస పరీక్షలో నెగ్గితే దేవుడిచ్చే బహుమానం ఏమిటి?

9.క్రియలు లేని విశ్వాసము వలన ఏమి ప్రయోజనము?

10.దేవుని నుండి మనకు అనుగ్రహించబడే ప్రతి బహుమానం ఎలా ఉంటుంది?

**నిలువు:**

3.దేవుణ్ణి అడిగి మనం ధారాళంగా పొందుకోగలిగేది ఏమిటి?

4.లేఖనాలను మనం ఏవిధంగా అంగీకరించగలగాలి?

7.దేవుని నీతి వ్యక్తిగతంగా మనలో పని చేయడానికి మనలో ఉండకూడని అవలక్షణం ఏమిటి?

8.మానవుని సొంత దురాశల ఫలితం ఏమిటి?

– సహోదరి.త్రివేణి శ్రీను, రామాంతపూర్.

# TREASURER'S REPORT

## కోశాధికారి కలం నుండి.....

**"నీవు జనమును విస్తరింపజేసియున్నావు వారి సంతోషమును వృద్ధిపరచుచున్నావు" -యెషయా 9:3**

ప్రభు క్రీస్తు నామములో **యు.ఇ.యస్.ఐ-టి.యస్** సభ్యులందరికి శుభములు.

మనందరి ప్రార్థనలు మరియు స్పందన వలన గత మాసములో ఉన్న లోటు తీర్చబడినది. ఆయన కృపకు ఎన్నో వందనములు, స్తుతులు.

ఒకరోజు యేసయ్య గెన్నేసరెతు సరస్సు తీరమున ఉన్న పేతురుని చూచి, తన వలను పడవకు అటువైపు వేయమనెను. అలాగు చేసిన పేతురుకు విస్తారమైన చేపలు పడినట్లు చూస్తాము. పేతురు యొక్క ఆ చిన్న విధేయత వలన గొప్ప అద్భుతము చూడడానికి అవకాశము కలిగింది. కీర్తన 127:2 లో చెప్పబడినట్లు తన ప్రియులు నిద్రించుచుండగా ఆయన వారికిచ్చు చున్నాడు. మనము కూడా చాలాసార్లు మన సొంత బలము, తెలివితేటలతో ఏదేదో పొందుకోవాలని ప్రయాసపడతాము, విఫలమవుతాము కాని ఇశ్రాయేలీయులకు పాలు తేనెలు ప్రవహించే కానాను దేశమును వారి కష్టముతో సంబంధము లేకుండానే వారికి అనుగ్రహించబడినట్లు మనము కూడా ఎన్నో మేలులను పొందుకొనియున్నాము. ఇట్టి మహా కృపను చూపిన దేవునిని స్తుతిస్తూ విధేయులమై విద్యార్థిలోకంలో ఆయన రాజ్య వ్యాప్తి కొరకై మనలను మనము ఖర్చు చేసుకుందాము.

**ప్రశ్న:** యు.ఇ.యస్.ఐ-నేషనల్ యొక్క ప్రత్యేక అవసరాల కొరకు పంపించే డబ్బును ఎలా పంపించాలి?

**జవాబు:** ఈ నెల 25వ తారీఖు లోపల యు.ఇ.యస్.ఐ-టి.యస్ స్టేట్ ఎంకౌంట్‌కు పంపిస్తే అంత కలిపి ఒక్కసారి పంపించవచ్చు.

**స్తుతించండి:**

1. స్టాఫ్‌కు సకాలంలో 100% జీతములు ఇవ్వగలిగిన దాన్ని బట్టి
2. దేవుడు లోటును పూరించిన దాన్ని బట్టి
3. స్టడీ సెంటర్ నిర్మాణ పనులు వేగముగా జరుగుతున్న దాన్ని బట్టి

**ప్రార్థించండి:**

1. ప్రతి నెల బడ్జెట్ రూ. 7.7 లక్షల కొరకు, నూతన బడ్జెట్‌కు తగిన విధముగా అన్ని ఇయు, ఇజియఫ్‌లు స్పందించులాగున.
2. స్టడీ సెంటర్ రెండవ మరియు మూడవ ఫేజ్ నిర్మాణ పనులు పూర్తి చేయడానికి అవసరమైన రూ. 62 లక్షల కొరకు.

ఇట్లు,
క్రీస్తులోని సహవాసమున,
D. Anil Kumar
డి. అనీల్ కుమార్


**UESI - TS MONTHLY REQUIREMENT - Rs. 7.7 Lacs.**

**February'2020**

| RECEIPTS | Rs. | PAYMENTS | Rs. |
|---|---|---|---|
| General Contribution | 5,81,668 | Field Staff Salaries | 4,30,867 |
| Staff Support | 61,500 | Office Staff Salaries | 57,778 |
| UESI | 1,90,550 | Office Rent | 13,800 |
| | | Repairs & Maintenance | 14,689 |
| | | Staff Training | 10,715 |
| | | UESI | 2,15,550 |
| | | Bihar | 16,000 |
| | | NEGF | 3,000 |
| | | Previous Deficit | 68,970 |
| | | Closing Balance | 2,349 |
| **Total** | **8,33,718** | **Total** | **8,33,718** |

# A Canaanite Woman

Have mercy on me, O Lord, thou Son of David! Matthew 15:22



*A Canaanite woman cried out unto Jesus,*
*Have mercy upon me, O Lord!*
*My daughter is grievously vexed with a demon.*
*But He did not answer a word.*
*The men who were with Him: His trusty disciples,*
*Were urging Him, Send her away!*
*But she kept persisting with her interjections,*
*And would not be silenced this way.*

*Then Jesus declared to this woman who followed,*
*The purpose for which He was sent:*
*I came not except to the lost sheep of Israel.*
*But she did not lose her intent.*
*She worshipped Him openly, saying, Lord, help me!*
*But Jesus went on, Furthermore,*
*It's not good to take bread prepared for the children*
*And cast it to dogs on the floor.*

*The woman said, True Lord; she caught His expression,*
*Alluding to those in her land,*
*Yet even the dogs eat the crumbs from the table*
*That fall from it onto the ground.*
*Then Jesus acknowledged this woman's persistence,*
*O woman, how great is your faith!*
*So let it be done for you as you desire it.*
*Her daughter was found well and safe.*

***TAKEN FROM : https://www.freechristianillustrations.com/poems.html#4***

Edited Printed and Published by Mr. Sudhir Kumar Gaddam for UESI-TS Publication Trust, Flat No.107, Archana Enclave, Near Mahindra Hills Cross Road, East Marredpally, Secunderabad-500026 and Printed at Marvellous Printers, Nallakunta, Hyderabad.